ప్రజాశక్తి

ఆదివారం 2 ఫిబ్రవరి 2025 | 8 పేజీలు

ప్రకాశం | బాపట్ల

పింఛన్ లబ్ధిదారులను

మోసం చేసిన జగన్

మంత్రి గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి-పంగులూరు

పింఛన్ లబ్ధిదారులను మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి మోసం చేశాడని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆరోపించారు. వెయ్యి రూపాయలు పింఛన్ పెంచ డానికి జగన్‌మోహన్‌రెడ్డికి ఐదేళ్ల సమ యం పట్టిందని, చంద్రబాబు నాయుడు అధి కారం చేపట్టిన ఒక్కరోజులోనే వెయ్యి రూపా యలు పింఛన్ పెంచారని గుర్తుచేశారు. మండల పరిధిలోని ముప్పవరం గిరిజన కాలనీలో మంత్రి రవికుమార్ పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గిరిజనులు తమ కాలనీ ఇళ్లపై నుంచి కరెంటు తీగలు వెళ్తున్నాయని, దీంతో ప్రతిరోజూ భయమేస్తుందని గిరిజనులు మంత్రి దష్టికి తీసుకొచ్చారు. స్పందించిన మంత్రి విద్యుత్తు డిఇతో ఫోన్లో మాట్లాడారు.

పింఛన్ నగదు అందజేస్తున్న మంత్రి గొట్టిపాటి

సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు రావు రమేష్, నాయకులు కూకపల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు, పాల డెయిరీ మాజీ చైర్మన్ బాల సుబ్బారావు, జగన్మోహన్‌రావు పాల్గొన్నారు.

పింఛన్లు తొలగించడంతో వికలాంగుల ఆవేదన

మెయిన్ 6లో

కేంద్ర బడ్జెట్‌లో

జిల్లాకు మొండిచేయి..

- వ్యవసాయ రంగానికి పెద్దపీట : టిడిపి
- విభజన చట్టం ప్రకారం నిధులేవీ? : వైసిపి
- ప్రకాశం జిల్లా పట్ల నిర్లక్ష్యం: వామపక్షాలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్‌లో జిల్లా మొండిచెయ్యి చూపించారు. ఈ బడ్జెట్‌లో ప్రకాశం జిల్లాకు నిధులు కేటాయించకపోవడం పట్ల ప్రతిపక్షాలు, వామపక్షాలు అసంతృప్తి వ్యక్తం చేశాయి. వ్యవసాయానికి, మధ్యతరగతి వర్గానికి కేంద్ర బడ్జెట్‌లో పెద్ద పీట వేసినట్లు తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి నేతలు పేర్కొంటున్నారు. ఈ బడ్జెట్‌లో రాష్ట్రానికి మొండి చేయి చూపారని, వెనుకబడిన జిల్లాల జాబితాలో ప్రకాశం జిల్లాకు చోటు లేదని వామపక్ష నేతలు విమర్శిస్తున్నారు. కేంద్ర బడ్జెట్ అంకెల గారడీ అని, కొత్త సీసాలో పాత సారా పోసినట్లు ఉందని కాంగ్రెస్ నేతలు దుయ్యబట్టారు.

బడ్జెట్‌లోని ముఖ్యాంశాలు:

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతా రామన్ రూ.50,65,345 కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టారు. వ్యవసాయం - రైతు సంక్షే మానికి రూ.1,71,437 కోట్లు, గ్రామీ ణాభివృద్ధికి రూ.2.66,817 కోట్లు, రక్షణ శాఖకు రూ.4.91,073 కోట్లు, హోమ్ శాఖకు రూ. 2.33,211 కోట్లు, విద్య, నైపుణ్యాభివృద్ధికి రూ1.298,650 కోట్లు, ఆరోగ్యానికి రూ.78 వేల కోట్లు, పట్టణాభివద్ధికి రూ.96,777 కోట్లు, విద్యుత్ రంగానికి రూ.81,174 కోట్లు, వాణిజ్యం - పరిశ్రమలకు రూ.65,553 కోట్లు, సాంఘిక సంక్షేమానికి రూ.60,052 కోట్లు, వైజ్ఞాన విభాగాలకు రూ.55 వేల కోట్లు, ఐటి, టెలీకమ్యూనికేషన్‌కు రూ.95,298 కోట్లు, మారిటైంకు రూ.25 వేల కోట్ల కేటాయింపులు చేశారు.

నిరాశపర్చిన కేంద్ర బడ్జెట్

5లో

వేడెక్కిన కార్పొరేషన్ రాజకీయం

- 5న జనసేనలో చేరేందుకు బాలినేని మద్దతు కార్పొరేటర్ల సన్నాహాలు
- అదే రోజు కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసిన ఒంగోలు మేయర్
- ఉద్దేశపూర్వకంగానే కౌన్సిల్ సమావేశం పెట్టారని విమర్శలు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలు నగర పాలక సంస్థ రాజకీయాలు హీటెక్కు తున్నాయి. కార్పొరేటర్లు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి మద్దతుదారులుగా విడిపోవడమే ఈ రాజకీయ వేడికి కారణమైంది. ఇద్దరు నేతలూ కూటమి ప్రభుత్వంలో ఉన్నప్పటికీ ఒంగోలులో బాలినేని వర్సెస్ దామచర్ల అన్నట్లు పరిస్థితులు ఉన్నాయి. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది నెలలకే మేయర్ గంగాడ సుజాతతో పాటు పలువురు వైసిపి కార్పొరేటర్లు టిడిపిలో చేరారు. టిడిపిలో పలువురు వైసిపి కార్పొరేటర్లు చేరినప్పటికీ ఇంకా 24 మంది కార్పొరేటర్లు ఇప్పటివరకు తటస్థంగానే ఉన్నారు. వారిలో ముగ్గురు వైసిపి కార్పొరేటర్లుగా ఆ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. మిగిలిన 21 మంది కార్పొ రేటర్లు బాలినేని అనుచరులుగా కొనసాగుతున్నారు. బాలినేని శ్రీనివాసరెడ్డి జనసేనలో చేరడంతో మిగిలిన 21 మంది కార్పొరేటర్లు కూడా బాలినేని బాటలో పయనిస్తా రని ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో బాలినేని అనుచరులుగా ఉన్న కార్పొరేటర్లు ఈ నెల 5న బాలినేని ఆధ్వర్యంలో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌ను కలిసి మంగళరిలో జనసేనలో చేరేందుకు ఏర్పాట్లు జరుగుతు న్నాయి. ఈ క్రమంలో మేయర్ గంగాడ సుజాత అదే 5వ తేదీన కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మేరకు 5న కౌన్సిల్ సమావేశం ఉన్నట్లు అజెండాలు సిద్ధం చేసి శనివారం నగరంలోని అందరు కార్పొరేటర్లకు పంపారు. ఈ విషయం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. పలువురు కార్పొరేటర్లు 5వ తేదీన జనసేనలో చేరుతున్న నేపథ్యంలో ఆ రోజే కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయడాన్ని బాలినేని మద్దతుదారు లుగా ఉన్న కార్పొరేటర్లు తప్పుపడుతున్నారు. మేయర్ నిర్ణయం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కార్పొరేటర్ల లెక్క ఇదీ..

ఒంగోలు కార్పొరేషన్‌లో 50 డివిజన్‌లు ఉన్నాయి. 50 మంది కార్పొరేటర్లు ఉన్నారు. గత మున్సిపల్ ఎన్నికల్లో వైసిపి నుంచి 41 మంది, టిడిపి నుంచి 6 మంది, జనసేన పార్టీ నుంచి ఒక్కరు గెలుపొందారు. ఇండిపెండెంట్లుగా ఇద్దరు గెలుపొందారు. మెజార్టీ స్థానాలు వైసిపికి రావడంతో మేయర్ పీఠం వైసిపికి దక్కిం ది. దీంతో ఇండిపెండెంట్లుగా ఉన్న ఇద్దరు కార్పొరేటర్లు కూడా వైసిపిలో చేరారు. దీంతో కౌన్సిల్‌లో వైసిపి కార్పొరేటర్ల సంఖ్య 43కు చేరింది. గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతో ఒంగోలు రాజకీయాలూ మారిపోయాయి. వైసిపి చేతిలో ఉన్న కార్పొరేషన్ పెత్తనం టిడిపి చేతిలోకి వెళ్లింది. మేయర్‌తో పాటు 18 మంది కార్పొరేటర్లు టిడిపిలో చేరడంతో ఈ పరిణామాలు చోటు చేసుకున్నాయి. కౌన్సిల్‌లో ఆరుగురిగా ఉన్న టిడిపి బలం కాస్తా 25 అయ్యింది. కూటమి పొత్తులో భాగంగా జనసేన కార్పొరేటర్ మద్దతు కూడా టిడిపికే ఉండటంతో టిడిపి మద్దతు కార్పొరేటర్లు 26 మంది అయ్యారు. దీంతో టిడిపి కౌన్సిల్‌లో మెజారిటీ సాధించింది. ఇక మిగిలిన 24 మంది కార్పొరేటర్లలో ముగ్గురు వైసిపి కార్పొరేటర్లుగా కొనసాగుతూ ఆ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. మరో 21 మంది మాత్రం ▶ 2లో

కొత్త ఫ్యాక్టరీలకు అనుమతి ఇవ్వొద్దు

8లో

www.kimshospitals.com

KIMS HOSPITALS™ ONGOLE

KIMS HOSPITALS ONGOLE Welcomes

డా॥ టి. కిరణ్ కుమార్ రెడ్డి

MBBS, MS, (Orthopedics), FIJR
Consultant - Orthopaedics
Joint Replacement Surgeon &
Sport Injuries Specialist

ఎముకలు, కీళ్ళు మరియు ట్రామా వైద్య విభాగం

ఇప్పుడు మన కిమ్స్ హాస్పిటల్, ఒంగోలు నందు

సోమవారం నుండి శనివారం
ఉ॥9.00 నుండి సా॥ 6.00 గం॥ల వరకు

అందించు సేవలు :

- కీళ్ళ మార్పిడి మరియు తొంటి మార్పిడి ఆపరేషన్లు
- మెనిస్కల్ రిపేర్లు / MCL రిపేర్లు
- కోత లేకుండా ఆర్థోస్కోపిక్ లో ACL రీకన్స్ట్రక్షన్ చేయబడును
- ILLIZAROV ఆపరేషన్లు

యాక్సిడెంట్/ ఎమర్జెన్సీ కేసులు 24గం. చూడబడును

- వంకర కాళ్లు (CTEV) సరిచేయుట
- భుజం మార్పిడి ఆపరేషన్లు
- ఎక్సిడెంట్ & ట్రామా కేసులు
- కీళ్ళ వాతం, సయాటిక, కీళ్ళ నొప్పులు
- వృద్ధాప్య సమస్యలు, కండరాల నొప్పులు
- పోలియో మరియు చిన్న పిల్లలలో కాళ్ళు వంకర ఆపరేషన్లు,

NH-5, మార్కెట్ యార్డ్ వెనుక, ఒంగోలు, ఫోన్ : 08592-667788, 888 666 7917

వైసిపి హయాంలో 'గుండ్లకమ్మ'పై నిర్లక్ష్యం

మంత్రులు గొట్టిపాటి, స్వామి

గుండ్లకమ్మలోకి 20 లక్షల చేప పిల్లలు విడుదల

చేప పిల్లలను వదులుతున్న మంత్రులు గొట్టిపాటి, స్వామి, కలెక్టర్

ప్రజాశక్తి-మద్దిపాడు

గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం గుండ్లకమ్మ ప్రాజెక్టును నాశనం చేసిందని మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోల బాల వీరాంజనేయ స్వామి అన్నారు. మండల పరిధిలోని మల్లవరంలో గల గుండ్లకమ్మ ప్రాజెక్టులో మీనోత్సవంలో భాగంగా శనివారం 20 లక్షలకు పైగా చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ ప్రాజెక్టు గేట్లు ఇరగకొట్టి అక్రమ ఇసుక తవ్వకాలతో కోట్లు కొల్లగొట్టారని ఆరోపించారు. అతి త్వరలోనే గుండ్లకమ్మ నిర్వాసితులకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రాజెక్టుల గేట్ల మరమ్మతులకు, గ్రీసుకు కూడా డబ్బులు ఇవ్వలేదని ఆరోపించారు. దీంతో గేట్లు కొట్టుకుపోయి అపార నష్టం జరిగిందన్నారు. ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తమీమ్ అన్సారియా, మత్స్యశాఖ అధికారులు, ఇరిగేషన్ అధికారులు, మండల అధ్యక్షులు మండవ జయంత్ బాబు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న సాయి వెంకట్

రైజ్‌లో ముగిసిన వర్క్‌షాపు

ప్రజాశక్తి-టంగుటూరు

రైజ్ కృష్ణసాయి గాంధీ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్‌లో ఇంజినీరింగ్ రెండో సంవత్సరం చదువుతున్న సీఎస్ఈ విభాగానికి చెందిన విద్యార్థులకు గత మూడు రోజులుగా జెస్కలర్ జీరో ట్రస్ట్ క్లౌడ్ సెక్యూరిటీ అంశంపై నిర్వహిస్తున్న వర్క్‌షాపు శనివారంతో ముగిసినట్లు కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ శిద్దా హనుమంత రావు తెలిపారు. ఈ వర్క్‌షాప్‌నకు శిక్షణ ఇచ్చేందుకు హైదరాబాద్‌కు చెందిన ఎడ్యుస్కిల్స్‌లో పనిచేస్తున్న సాయి వెంకట్ రైజ్ కళాశాలకు విచ్చేసి విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు కళాశాల ట్రెజరర్ శిద్దా భరత్ తెలిపారు. ఈ వర్క్‌షాప్‌లో యల్‌ఓటి, ఆపరేషన్ టెక్నాలజీని భద్రపరచడం, సురక్షిత ఇంటర్నెట్ సదుపాయం (జియా) డేటా జెస్కలర్ డిజిటల్ ఎక్స్‌పీరియన్స్ వాటిని విశ్లేషించటంలో శిక్షణ ఇచ్చినట్లు కళాశాల గౌరవ ఛైర్మన్ ఇస్యాల రంగమన్నారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేవీ సుబ్రహ్మణ్యం, సీఎస్ఈ విభాగాధిపతి పి.ఐజాక్ పాల్, ఇంటర్న్‌షిప్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎమ్.భారతి దేవి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో డిప్యూటీ సీఎం ఫొటో పెట్టాలని వినతి

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

రాష్ట్ర ప్రభుత్వం 2024 జూన్‌లో ఇచ్చిన జీవో ప్రకారం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సిఎం చంద్రబాబు నాయుడు ఫొటోతో పాటు డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ఫొటో కూడా పెట్టాలని ఆ పార్టీ నగర అధ్యక్షులు, 38వ డివిజన్ కార్పొరేటర్ మలగా రమేష్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రకాశం జిల్లాలోని చాలా ప్రభుత్వ కార్యాలయాల్లో పవన్‌కళ్యాణ్ ఫొటోను అధికారులు పెట్టలేదన్నారు. ఆర్డీవో కార్యాలయం, పోలీసు స్టేషన్లు, సచివాలయాల్లో డిప్యూటీ సీఎం ఫొటోలు లేకపోవడాన్ని తాము గమనించామన్నారు. జీవో ప్రకారం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో డిప్యూటీ సిఎం ఫొటో పెట్టాలని కోరారు.

ఛైర్మన్ మార్పు తప్పదా..!

వేడెక్కుతున్న మార్కా'పుర' రాజకీయం

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం మున్సిపాలిటీలో రాజకీయం వేడెక్కుతోంది. అవిశ్వాసానికి మార్చి నెలాఖరు వరకు గడువు ఉన్నా.. ఛైర్మన్ పీఠంపై ప్రస్తుతం చర్చ ప్రారంభమైంది. మున్సిపాలిటీలో ప్రస్తుతం వైసిపి ఖాతాలో ఉంది. టిడిపి ఖాతాలో వేసుకునేందుకు ఈ పాటికే సరిపడా కౌన్సిలర్ల బలాన్ని కూడగట్టుకుంది. వైసిపికి చెందిన 12 మంది కౌన్సిలర్లు ఇటీవల తెలుగుదేశం పార్టీలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సమక్షంలో చేరిపోయారు. దీంతో ఛైర్మన్ మార్పు తప్పదనే ప్రచారం జోరందుకుంది. వచ్చే మార్చి నెల తరువాత ఎప్పుడైనా అవిశ్వాసం ఉంటుందని తెలిసింది.!

2024 సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో టిడిపి కూటమి అధికారంలోకి వచ్చింది. టిడిపికి మున్సిపాలిటీలో అనుకూల వాతావరణం ఏర్పడింది. వైసిపికి చెందిన కౌన్సిలర్లు కూడా టిడిపి వైపు రావడం జరిగింది. ఈ పాటికే 12 మంది కౌన్సిలర్లు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సమక్షంలో చేరారు. మార్కాపురం మున్సిపాలిటీలో 35 వార్డుల్లో వైసిపి 30 వార్డుల్లో గెలుపొందింది. టిడిపి కేవలం ఐదు స్థానాలకే పరిమితమైంది. వైసిపికి చెందిన 23వ వార్డు కౌన్సిలర్ డి.ప్రసాద్ మృతి చెందారు. ఆ స్థానం ఖాళీగా ఉంది. మున్సిపాలిటీలో వైసిపి బలం 29కి చేరింది. అందులో 12 మంది కౌన్సిలర్లు టిడిపిలోకి వెళ్లారు. దీంతో వైసిపి తరపున ఛైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణతో కలుపుకుని 17 మంది మాత్రమే ఉన్నారు. టిడిపి కౌన్సిలర్లతో పాటు వైసిపి నుంచి వచ్చిన 12 మంది కౌన్సిలర్లతో కలుపుకుని టిడిపి బలం 17కు చేరింది. ఛైర్మన్ పీఠం కోసం ఒకవేళ అవిశ్వాసం పెడితే టిడిపి గట్టెక్కే అవకాశం ఏర్పడింది. ఓటింగ్ సమయంలో ఎక్స్‌అఫిషియో మెంబర్‌గా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి టిడిపిని బలపర్చడం జరుగుతుంది. ఛైర్మన్ పదవి ఓసికి రిజర్వు చేసిన సంగతి తెలిసిందే. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సూచించిన కౌన్సిలర్ ఎవరైనా ఛైర్మన్ పీఠం అధిష్టించే అవకాశం లేకపోలేదని రాజకీయ నేతల విశ్లేషణ.

వేడెక్కిన కార్పొరేషన్ రాజకీయం

(మొదటిపేజీ తరువాయి)

గత కొంతకాలంగా వైసిపి కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. వారంతా బాలినేని అనుచరులు అనే ప్రచారం జరుగుతోంది. ఈ నెల 5న వీరంతా బాలినేని ఆధ్వర్యంలో జనసేనలో చేరుతారనే ప్రచారం కూడా జరుగుతోంది. ఎంతమంది బాలినేని వెంట జనసేనలో చేరుతారు అనే విషయం పక్కన పెడితే మేయర్ మాత్రం ఈ నెల ఐదున కౌన్సిల్ మీటింగ్ పెట్టడం వివాదాస్పదంగా మారింది. కౌన్సిల్ సాధారణ సమావేశం ఏర్పాటు చేయాలంటే కనీసం వారం రోజులు ముందు కార్పొరేటర్లకు అజెండా పంపాల్సి ఉంది. అత్యవసర సమావేశం అయితే మూడు రోజుల ముందు పంపాలి. ఇప్పుడు సాధారణ సమావేశం నోటీసును ఐదు రోజులు ముందు పంపడాన్ని బాలినేని మద్దతుదారులుగా ఉన్న కార్పొరేటర్లు తప్పుపడుతున్నారు. ఉద్దేశపూర్వకంగానే మేయర్ కౌన్సిల్ మీటింగ్ పెట్టారని విమర్శిస్తున్నారు. ఇందుకు కార్పొరేషన్ కమిషనర్ కూడా మద్దతు పలికారని విమర్శిస్తున్నారు.

4 రోజుల్లో ఏం జరుగుతుందో.?

కౌన్సిల్ సమావేశానికి మరో నాలుగు రోజులు సమయం ఉంది. 21 మంది కార్పొరేటర్లు తటస్థులుగా ఉన్నారు. వీరిలో ఈ నాలుగు రోజుల్లో ఎంతమంది టిడిపి గూటికి చేరతారు...? ఎంతమంది జనసేన కండువా కప్పుకుంటారనే ఉత్కంఠ కార్పొరేషన్ రాజకీయాల్లో నెలకొంది. 21 మందిలో కొంతమంది కార్పొరేటర్లు ఈ నాలుగు రోజుల్లో టిడిపి గూటికి చేరతారనే చర్చ కూడా జరుగుతోంది. అందుకనుగుణంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పావులు కదుపుతున్నారని విశ్వసనీయ వర్గాల సమాచారం. తుదకంటూ జనసేన పార్టీలో ఎంతమంది చేరతారనే విషయం పక్కన పెడితే ఇక్కడ జనసేనలో చేరిన వారంతా బాలినేని శ్రీనివాసరెడ్డి మద్దతుదారులనే విషయం మాత్రం స్పష్టమవుతోంది. ఈ క్రమంలో రానున్న నాలుగు రోజులు ఒంగోలు కార్పొరేషన్ రాజకీయాలు ఉత్కంఠభరితంగా మారనున్నాయనే చర్చ జోరుగా జరుగుతోంది.

మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P 15/2024
O.S No. 8/2019

శివపురం సురేష్ బాబు DHR
Vs
యన్నం మల్లమ్మ JDR

To: యన్నం మల్లమ్మ, **W/o.** ఆవుల సుబ్బయ్య, రాములవీడు గ్రామం, పొదిలి మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు **D.H.R. E.P.** షెడ్యూల్ ఆస్తులను వేలం పరిహారము కోరి పిటీషన్ దాఖలు చేసి ఉన్నారు. కావున మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టు వారి ఎదుట తే.**12-02-2025** ది ఉదయం గం॥10.30 ని॥లకు హాజరై తెలుపుకొనవలెను. లేని యెడల మీకు పరోక్షముగా తీర్మాణం చేయబడును.

వాయిదా తేది : 12-02-2025

స్థలం: దరిశి
తేది: 30-01-2025

ఇట్లు : వర్ధమాని శ్రీనివాసశాస్త్రి
అడ్వకేట్, దరిశి, ప్రకాశం జిల్లా.
సెల్: 9440109385

నోటీసు

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో

I.A.No. 113/2024
A.S.No. /2024

పసుపులేటి మాల్యాద్రి మరియు ఇతరులు ....పిటీషనర్స్

వర్సెస్

రాచబత్తుని కుమారస్వామి మరియు ఇంకొకరు ..... రెస్పాండెంట్

To,
(1వ రెస్పాండెంట్)
రాచబత్తుని కుమారస్వామి,
తండ్రి రామ్మోహన్ రావు, D.No.6-114,
1వ లైన్ శ్రీనగర్ కాలనీ, ఒంగోలు టౌన్,
ప్రకాశం జిల్లా.

పై నంబరులో గల ఇంటర్లోకేటరీ అప్లికేషన్‌లో మీరు 1వ రెస్పాండెంట్ అయ్యున్నారు. మీకు ఎన్ని సార్లు నోటీసులు పంపినా నోటీసు చేరనందున శ్రీయుత కోర్టు వారు ప్రజాశక్తి పత్రిక ప్రకటన ద్వారా మీకు నోటీసు 'జారీ' చేయమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున ఈ ప్రకటన చూసిన తరువాత తేది18-02-2024 న ఉదయం 10.30 లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగాగాని, లేదా అడ్వకేటు ద్వారా గాని హాజరై మీ యొక్క సమాధానం తెలుపుకొనవలసినది, లేని యెడల పై తెలిపిన ఇంటర్లోకేటరీ అప్లికేషన్ మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఒంగోలు
తేది : 01-02-2025

ఇట్లు
పంగులూరి గోవిందయ్య,
అడ్వకేట్, ఒంగోలు,

ఒంగోలు ఫ్యామిలీ జడ్జి వారి కోర్టులో

IA No : 1713/2024
IN
OS No : 3/2024

యద్ది పిచ్చిరెడ్డి వగైరా ....పిటీషనర్లు

వర్సెస్

ఉప్పలపాటి హరిప్రసాదరాజు వగైరా.. రెస్పాండెంట్లు

To
R6) స్వర్ణ ఆనందబాబు
S/o కోటేశ్వరరావు, గద్దలగుంట, ఒంగోలు.

పై నెంబర్ పిటీషన్ లో 6వ రెస్పాండెంట్ అయిన నీకు నోటీసులు పంపగా నీకు ముట్టని కారణంగా ఈ ప్రకటన ద్వారా నీకు తెలియజేయునది ఏమనగా తేది 24-02-2025కి వాయిదా వేసినారు ఆరోజు ఉదయం 10.30 నిమిషాలకి పై కోర్టు వారి ఎదుట నీవు హాజరై పై పిటీషన్ పై నీ ఆక్షేపణలను తెలియజేయవలసింది. లేని యెడల నీ పరోక్షములో తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది : 24-02-2025

ఒంగోలు
తేది : 01-02-2025

ఇట్లు
W.L.ప్రసాద్
పిటీషనర్ల తరపు న్యాయవాది
ఒంగోలు

IN THE HON'BLE COURT OF THE FAMILY JUDGE AT: VISAKHAPATNAM
F.C.O.P. 2108/2023

Between:
Sri Maradapa Venkata Rao ...Petitioner

And:
1) Maradapa Srilaxmi
2) Ramesh Gowda ...Respondents

NOTICE

To,
R-1: Maradapa Srilaxmi, W/o. Maradapa Venkata Rao, D/o. Madhav Rao, Hindu, aged 35 years, Occupation: Private Employee, R/o. Nellurivari Palem, Pedha Arava Palli Grama Panchayathi, Repalle Mandalam, Bapatala Zilla-522265.
R-2: Ramesh Gowda, S/o. not known to petitioner, Hindu, Aged 35 years, Occupation: Kabbadi Coach, PJR Stadium in Chanda Nagar, Hyderabad.

Please take notice that the above named petitioner has instituted the above petition for grant of decree of divorce etc., reliefs, and you are hereby summoned to appear in the above Court in person or through a Pleader, duly instructed and the matter stands posted to **19-02-2025** at **10:30 A.M.** for your appearance, in default of your appearance on the day the petition will be heard and determined in your absence basing on the material available in the Court.

(By Order of the Hon'ble Court)
PYLA SRINIVASA RAO, Advocate
Visakhapatnam, **Cell: 9440334471.**

ADDANKI MUNICIPALITY

E - procurement Tender Notice - 2nd Call

S. No	Tender Notice No	Name of the work	Estimate Amount (Rs.in Lakshs)
1.	42/NIT /2024-25 to 67/NIT /2024-25	Addanki Municipality - 15th FC & General Funds - CC Roads and Drains and other Civil Works in various wards	106.7

Download Start Date &Time : 31/01/2025 6.00PM
Download End Date &Time : 06/02/2025 6.00 PM
Receipts of Bids end Date &Time : 07/02/2025 4.00 PM
PQ Stage Opening Date &Time : 07/02/2025 4.30 PM

For further details visit " WWW.eprocurement. gov.in "

Contact phone No : 7331143660

Commissioner
Addanki Municipality.

శ్రీనుకు నివాళులర్పిస్తున్న దామచర్ల సత్య

టీడీపీ కార్యకర్తకు సత్య నివాళి

ప్రజాశక్తి-టంగుటూరు

జరుగుమల్లి మండలంలోని దావగూడూరు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు నలమోతు శ్రీనుకు మార్కెట్ బోర్డు చైర్మెన్ దామచర్ల సత్య ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సత్య మాట్లాడుతూ శ్రీను కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో దావగూడూరు మాజీ సర్పంచి చదలవాడ బ్రహ్మేంద్రం, చెన్నకేశవ స్వామి దేవాలయ మాజీ చైర్మెన్ బత్తిన బ్రహ్మయ్య, టిడిపి నాయకులు దామచర్ల శ్రీనువాసులు, దామచర్ల రామారావు, కొరిమెళ్ళ వెంకట స్వామి, కంచర్ల రామకృష్ణ పాల్గొన్నారు.

బ్యారెన్ దగ్ధం

ప్రజాశక్తి-కొండపి

బ్యారెన్ దగ్ధం అయిన సంఘటన జరుగుమల్లి మండలంలోని వర్ధినేనిపాలెం చోటు చేసుకుంది. కొండపి అగ్నిమాపక అధికారి వెంకటరావు తెలిపిన వివరాల ప్రకారం.. వర్ధినేనిపాలెం గ్రామానికి చెందిన గాలి కృష్ణమూర్తి బ్యారన్‌లో అల్లిక కర్ర జారి మొద్దు గొట్టంపై పడడంతో మంటలు చెలరేగాయి. స్థానికులు కొండపి అగ్నిమాపక కార్యాలయానికి సమాచారం ఇవ్వడంతో సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ అగ్ని ప్రమాదంలో సుమారు రూ.2.75లక్షల ఆస్తి నష్టం జరిగిందని అగ్నిమాపక అధికారి వెంకటరావు తెలిపారు.

రెండు ద్విచక్రవాహనాలు ఢీ

ప్రజాశక్తి-కొండపి

రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని పలువురికి గాయాలైన సంఘటన కొండపిలోని టంగుటూరు రోడ్డులో ఉన్న రంగసాయి వాగు సమీపంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పెరిదేపి గ్రామానికి చెందిన అంగలకుర్తి సూరిబాబు తన స్నేహితుడు రవితో కలిసి ద్విచక్రవాహనంపై కొండపికి వచ్చి తిరిగి పెరిదేపికి వెళ్తుండగా రంగసాయి వాగు దాటిన తరువాత ఎదురుగా ముగ్గురు ప్రయాణిస్తున్న మరో బైక్ ఢీకొన్నాయి. సూరిబాబు తలకు తీవ్ర గాయాలు కాగా రవికి స్వల్ప గాయాలయ్యాయి.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి సురేష్

ఫీజుపోరును జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-శింగరాయకొండ

వైసిపి ఆధ్వర్యంలో ఈనెల 5వ తేదీన నిర్వహించనున్న ఫీజుపోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ మంత్రి, కొండపి నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. శనివారం శింగరాయకొండ క్యాంపు కార్యాలయంలో ఫీజుపోరు పోస్టర్లను ఆవిష్కరించారు. విద్యార్థులకు అండగా నిలుస్తూ కూటమి ప్రభుత్వంపై గళమెత్తడానికి ఫిబ్రవరి 5న ఒంగోలులో జరిగే ఫీజుపోరు ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మసనం వెంకట్రావు, పిన్నిక శ్రీనివాసరావు, కె.మధు, మాదాల శంకర్, నూకసాని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సాదాసీదాగా మండల సమావేశం

ప్రజాశక్తి-మద్దిపాడు

స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి వాహన అధ్యక్షతన శనివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొన్ని సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఆ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సుజన్ కుమార్, ఏవో శ్రీనివాస ప్రసాద్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

బస్సును ఢీకొన్న టిప్పర్

ప్రయాణికులకు తప్పిన ప్రమాదం

బస్సును ఢీకొన్న టిప్పర్

ప్రజాశక్తి-కారంచేడు

కారంచేడు కృష్ణ కాలువ బ్రిడ్జిపైన శనివారం ఆర్టీసీ బస్సును ఓవర్ టేక్ చేసే క్రమంలో మట్టి టిప్పర్ ఢీకొంది. ఈ ఘటనలో ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. మండలంలోని స్వర్ణ నుంచి చీరాల వస్తున్న ఆర్టీసీ బస్సు కారంచేడు కృష్ణ కాలువ మీదుగా ఎక్కే క్రమంలో పర్చూరు నుంచి చీరాలకు అతివేగంగా వస్తున్న బస్సుని ఓవర్ టేక్ చేసే క్రమంలో రెండు ఢీకొన్నాయి. దీంతో లోపల బస్సులో ఉన్న సుమారు 30 మంది ప్రయాణికులు ఆందోళన చెందారు. అయితే ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అతివేగంగా వస్తున్న టిప్పర్ ఈ ప్రమాదానికి కారణమని ప్రయాణికులు చెబుతున్నారు. ఈ సంఘటనతో పర్చూరు, చీరాల మధ్యలో భారీ స్థాయిలో వాహనాలు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో సమాచారం అందుకున్న కారంచేడు ఎస్ఐ వెంకట్రావు తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.

ప్రమాద సూచికలు ఏవి..?

కారంచేడు కృష్ణ కాలువ బ్రిడ్జి పక్కన ఒకవైపు స్వర్ణ మరొకవైపు కుంకలమర్రు గ్రామాలకు వెళ్లడానికి రహదారి మలుపు తిరిగి ఉంటుంది. అయితే ఈ మలుపుల్లో ప్రమాద సూచికలు ఎక్కడ కూడా కనిపించవు. గతంలో కొన్ని రహదారులపై అద్దాలతో కూడిన ప్రమాద సూచికలు ఏర్పాటు చేశారు. అయితే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాల్లో మాత్రం ప్రమాద సూచికలు లేకపోవడం వలన ఒక వైపు నుంచి వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్న పరిస్థితి ఏర్పడుతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రోడ్ల మలుపులో ప్రమాద సూచికలు ఏర్పాటు చేసి ఇలాంటి ప్రమాదాలు మరొకసారి జరగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

గ్రామాభివృద్ధికి సహకారం అందిస్తా

ఏసురత్నం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఆరెతోటి బాబూరావు

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆర్చిని ప్రారంభిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-కొండపి

మండలంలోని పెట్లూరు పంచాయతీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఏసురత్నం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఆరెతోటి బాబూరావు తెలిపారు. శనివారం నాడు ఆరెతోటి బాబూరావు తన స్వంత నిధులతో ఏర్పాటు చేసిన పెట్లూరు గ్రామంలోని అంబేద్కర్ కాలనీ ఆర్చీని, పెట్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆర్చిని సర్పంచ్ ఆరెతోటి ఝాన్సీరాణి చేతుల మీదుగా ప్రారంభించారు. గ్రామంలో కాలనీ వాసులు ఆర్చీ అడగగా వెంటనే బాబూరావు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కాలనీ పేరుతో ఆర్చిని ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే పెట్లూరులో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద రోడ్డు వెంబడి ఆర్చి ఏర్పాటు చేయాలని ఆరోగ్య సిబ్బంది అడగగా వెంటనే అక్కడ కూడా ఏర్పాటు చేయడం జరిగింది. రెండు ఆర్చీలకు సుమారు రూ.2 లక్షలు బాబూరావు తన స్వంత నిధులతో ఏర్పాటు చేయడం పట్ల కాలనీవాసులు, వైద్య సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బాబూరావు పుట్టిన రోజు సందర్భంగా కాలనీవాసులు, యువత కేక్ కట్ చేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ అనూష, వైద్య సిబ్బంది, గ్రామ నాయకులు కందిమళ్ల లక్ష్మీనారాయణ, మూలె కోటేశ్వరరావు, కోయవారిపాలెం రవి, కృష్ణ, చవటపాలెం ఆంజనేయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

2025 యురేకా సైన్స్ ఎక్స్‌పోకు ఆహ్వానం

జేవీవీ జిల్లా ప్రధాన కార్యదర్శి జయప్రకాష్

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఫిబ్రవరి 28న సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర స్థాయి సైన్స్ ప్రయోగాల పోటీలు నిర్వహిస్తున్నట్లు జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ జయప్రకాష్ తెలిపారు. "2025 యురేకా సైన్స్ ఎక్స్‌పో" పేరుతో నిర్వహించే ఈ పోటీలకు విద్యార్థులు సైన్స్ ప్రయోగాల వీడియోలను ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ పోటీలు జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. గత మూడు సంవత్సరాలుగా సైన్స్ ప్రయోగాల వీడియో పోటీలు నిర్వహిస్తున్న జెవివి ఈ ఏడాది కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలు వల్ల విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించుకునేందుకు, సైన్స్ సిద్ధాంతాలు మెరుగ్గా అర్థం చేసుకోవటం, చదువు పట్ల ఆసక్తి, ఆత్మవిశ్వాసం నింపుకునేందుకు దోహదపడతాయన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో 8, 9, 10 తరగతులు చదివే విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు. గరిష్ఠంగా ఒక వీడియోలో ముగ్గురు మాత్రమే పాల్గొనాలని సూచించారు. దీనికి ప్రవేశ రుసుము రూ.50 యూపీఐ ఐడి ద్వారా చెల్లించాలన్నారు. "సైన్స్ మరియు టెక్నాలజీ" "పర్యావరణం - సుస్థిర అభివృద్ధి", "మూఢనమ్మకాలు - శాస్త్రీయ దక్పథం "అనే మూడు అంశాలపై వీడియో చేయవలసి ఉంటుందన్నారు. వీడియో నిడివి గరిష్ఠంగా ఐదు నిమిషాలకు మించకూడదన్నారు. ప్రతి థీమ్‌కు రుసుము చెల్లించాలని పేర్కొన్నారు. వీడియోలను ఈ నెల 15వ తేదీలోగా "గూగుల్ లింకు" ద్వారా పంపాలని తెలిపారు. ఫలితాలను ఈనెల 28న ప్రకటిస్తారని, జిల్లా, రాష్ట్రస్థాయిలో బహుమతులు ఉంటాయన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని ఆయన కోరారు. వివరాలకు 90106 49886, 93985 24988 ఫోన్ నెంబర్లతోపాటు జిల్లా విద్యా సబ్ కమిటీ కన్వీనర్ ఎస్కే ఖాజా హుస్సేన్ 99499 20875 లలో సంప్రదించాలని ఆయన కోరారు.

పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలంలోని మూల గుంటపాడు గ్రామ పంచాయతీ ఏరియాలో ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పింఛన్ల నగదు పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ప్రకాశం జిల్లా టిడిపి న్యాయ విభాగం అధ్యక్షులు సన్నెబోయిన శ్రీనివాసుల నాయుడు, బూత్ కన్వీనర్ నరాల సుధాకర రావు, గంగవరపు వెంకటరావు, సచివాలయం అధికారులు నాగలక్ష్మి పాల్గొన్నారు.

నాగులుప్పలపాడు: పింఛన్లు వికలాంగులకు, వృద్ధులకు వరమని ఎంపీడీవో వై.మహాలక్ష్మి పేర్కొన్నారు. శనివారం మండలంలోని ఉప్పుగుండూరులో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొని పంపిణీ చేశారు. ఒకటి తేదీనే 95 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి చేశామన్నారు.

పొన్నలూరు: ఎన్టీఆర్ భరోసా పింఛన్లను శనివారం మండల ప్రత్యేక అధికారి డి.వరలక్ష్మి పంపిణీ చేశారు. మండలంలో కొత్తగా మంజూరైన 12 పింఛన్‌లను ప్రజాప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు. మండలంలో 97 శాతం పంపిణీ పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డాక్టర్ పి.సుజాత, సర్పంచ్, ఎంపీటీసీ గంధం స్వప్న, టిడిపి నాయకులు మండవ ప్రసాద్, మండవ మురళీమోహన్ పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ

చోరీ కేసులో నిందితులు అరెస్టు

ప్రజాశక్తి-అద్దంకి

మద్యం దుకాణాల్లో చోరీలకు పాల్పడిన ఏడుగురిని పోలీసులు అరెస్టు చేశారు. శనివారం అద్దంకి పోలీస్ స్టేషన్లో డీఎస్పీ మహమ్మద్ మోయిన్ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. వినుకొండ పట్టణానికి చెందిన మెండురి శ్రీరామ్, తోమాటి చరణ్, సిద్ధ బత్తుల రామ సాయి, పోల వెంకటరెడ్డి, నక్క లక్ష్మణరావు, షేక్ చిన్న ఫరీద్ భాష, వేముల నాగరాజులు మద్యానికి, చెడు అలవాట్లకు బానిసై చిన్నచిన్న దొంగతనాలకు పాల్పడుతుంటారు. ఈ నేపథ్యంలో అద్దంకి మండలంలోని గొర్రెపాడు రోడ్డులో ఉన్న అంకమ్మ తల్లి వైన్స్, శాంతినగర్ వద్ద ఉన్న మారుతి వైన్సలో దొంగతనాలకు పాల్పడ్డారు. గత నెల 28వ తేదీన కారులో వీరంతా కారులో వచ్చి మద్యం దుకాణాలలో షట్టర్‌ను పగలగొట్టి దాదాపు 685 మద్యం సీసాలను దొంగిలించారు. దొంగతనం జరిగిన రోజు నుంచి అద్దంకి సీఐ సుబ్బరాజు ఆధ్వర్యంలో ప్రత్యేక టీములు ఏర్పాటు చేసి నిందితుల కోసం గాలించారు. శనివారం నిందితులను గుర్తించి అరెస్టు చేశారు. వీరి నుంచి రూ.1,31,370 విలువైన మద్యం సీసాలు, నేరానికి ఉపయోగించిన కారును స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టులో హాజరుపరచునున్నట్లు తెలిపారు. త్వరగా నిందితులను పట్టుకున్నందుకు డీఎస్పీ చేతుల మీదుగా సీఐ సుబ్బరాజు, ఎస్ఐ ఖాదర్ భాషా, పోలీస్ సిబ్బందికి రివార్డులు అందజేశారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వృద్ధురాలు మృతి

ప్రజాశక్తి-మేదరమెట్ల

గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో వృద్ధురాలు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన శనివారం మండలంలోని కొరిశపాడు హైవే వద్ద గాజు ఫ్యాక్టరీ సమీపంలో చోటు చేసుకుంది. మేదరమెట్ల ఎస్ఐ మహమ్మద్ రఫీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-రాచర్ల

మృతి చెందిన చెన్నయ్య

రాచర్ల మండలం యడవల్లి గ్రామ పరిధిలోని అనంతపురం టు అమరావతి రాష్ట్రీయ ప్రధాన రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందాడు. కారును ఓవర్ టేక్ చేయబోయి ముందు వెళ్తున్న ట్రాక్టర్ ట్రాలీని ఢీకొనడంతో గిద్దలూరుకు చెందిన బెల్లం చెన్నయ్య(40) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటనలో మరో ఇద్దరికి తీవ్రగాయాలు కావడంతో వారిని గిద్దలూరు ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు.

పనులు పరిశీలిస్తున్న ఎంపిడీవో మహాలక్ష్మి

ఉపాధి హామీ పనుల పరిశీలన

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండలంలోని ఉప్పుగుండూరులో జరుగుతున్న ఉపాధి హామీ పనులను శనివారం డిఎల్‌డివో మరియు ఎంపీడీవో వై.మహాలక్ష్మి పరిశీలించారు. కూలీలతో మాట్లాడారు. కూలీ రూ.300 తగ్గకుండా పనులు చేసుకోవాలన్నారు. కొలతలు సక్రమంగా ఉండే విధంగా పనులు చేయించాలన్నారు. మస్టర్లు వేసే క్రమంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు

మంత్రి గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి - పంగులూరు.

భూ యజమానులైన రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. మండల పరిధిలోని ముప్పవరం గ్రామంలోని టిడిపి కార్యాలయంలో ప్రజా సమస్యలపై గ్రామాల వారీగా శనివారం మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి బొమ్మతో జారీ చేసిన పట్టాదారు పాస్ పుస్తకాలను కూటమి ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. భూ హక్కుదాలుగా ఉన్న వారందరికీ రాజముద్రలతో ఉన్న పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేస్తామన్నారు. వ్యవసాయ పంప్ సెట్లకు త్వరగా విద్యుత్ కనెక్షన్లు అందజేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పంగులూరు నుంచి ముప్పవరం, పంగులూరు నుంచి తూర్పు కొప్పెరపాడు వైపు వెళ్లే ప్రధాన రహదారి మర్మమతులు నిలిచిన కారణంగా ఇబ్బంది పడుతున్నామని గ్రామస్తులు మంత్రికి వివరించారు. రోడ్డు మరమ్మతుల విషయంలో జాప్యం పై అధికారులను మంత్రిగొట్టిపాటి ప్రశ్నించారు. ,పనులు వేగవంతం చేయాలని కోరారు.

సమస్యలు అడిగి తెలుసుకుంటున్న మంత్రి గొట్టిపాటి

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల చోరీపై చర్యలకు ఆదేశం

పలుచోట్ల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు చోరీకి గురవు తున్నాయని, ఈ చోరీలను అరికట్టటం తో పాటు వాటిని కొనుగోలు చేసిన వారి నుంచి సొమ్ము రికవరీ చేయాలని చీరాల డిఎస్‌పి మొయిన్‌ను మంత్రి గొట్టిపాటి ఆదేశించారు. నివేసిన స్థలాలు, భూ సమస్యలు పాలడెయిరీతో వస్తున్న పొల్యూషన్ సమస్యలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని తహాశీల్దారు సింగారావును ఆదేశించారు. పంగులూరు ,జాగర్లమూడి వారి పాలెం, అలవలపాడు, తదితర గ్రామాల్లో విద్యుత్ స్తంభాల సమస్యలు పరిష్కరించాలని విద్యుత్ ఎడి మస్తాన్ రావును ఆదేశించారు.

ట్రైసైకిళ్లు అందజేత

ముప్పవరంలోని టిడిపి కార్యాలయంలో వికలాంగులకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ బ్యాటరీతో నడిచే ట్రై సైకిళ్లను అందజేశారు. బల్లికురవ మండలం లోని కొత్తపాలెం, గంగపాలెం, కొత్తూరు,వల్లాపల్లి, కొప్పెరపాడు, ఉప్పమాగులూరు మరియు బొడ్డువానిపాలెం, అద్దంకి కోరిశపాడు గ్రామాలకు సంబంధించిన బ్యాటరీ ఛార్జింగ్ ట్రైసైకిళ్లను అందజేశారు. .ఈ కార్యక్రమంలో మలినేని గోవిందరావు , వికలాంగుల సంఘం మండల అధ్యక్షుడు దమ్ము అంజయ్య, ఎపిఎం రాజారావు ,సిసి పేరయ్య, దొడ్డ వేణు, నాగినేని సాంబశివరావు, చింతల రామారావు పాల్గొన్నారు.

శరత్‌బాబు దంపతులను సన్మానిస్తున్న అధికారులు

శరత్‌బాబుకు సన్మానం

ప్రజాశక్తి -బాపట్ల

పంచాయతీ రాజ్ గ్రామీణాభివద్ధి విస్తరణాధికారిగా పులి శరత్‌బాబు ప్రజలకు అందించిన సేవలు శ్లాఘనీయమైనవని ఎంపిడిఒ బి. బాబూరావు తెలిపారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శరత్ బాబు ఉద్యోగ విరమణ అభినందన సభ శుక్రవారం రాత్రి నిర్వహించారు. సభలో ఎంపిడిఒ మాట్లాడుతూ శరత్‌బాబు పంచాయతీ రాజ్ శాఖలో వివిధ హోదాల్లో 35 యేళ్ళ పాటు వత్తి పట్ల అంకిత భావం, నిజాయతీ నిబద్ధతతో పనిచేసి ప్రజలు, ప్రజా ప్రతినిధుల ఆధారాభిమానాలను చూరగొన్నారని కొనియాడారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులు, ఎంపిడిఒ కార్యాలయ సిబ్బంది శరత్ బాబు, పద్మలత దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజినీర్ మోహనరావు, విద్యుత్ ఎఇ కోటేశ్వరరావు, మండల పరిషత్ కార్యాలయ పాలనాధికారి రజిని , పంచాయతీ కార్యదర్శి పల్నాటి శ్రీరాములు,పులి వాసు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన వర్క్‌షాపు

ప్రజాశక్తి వేటపాలెం

స్థానిక సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో సిఎస్‌ఇ విభాగంలో ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఐదు రోజులు పాటు హెకథాన్ ఆన్‌ఎఐ ఫుల్‌స్టాక్‌ను విజయవంతంగా నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకష్ణారావు, కరస్పాండెంట్ ఎస్. లక్ష్మణరావు తెలిపారు. వర్క్ షాప్ ముగింపు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కె. జగదీష్ బాబు మాట్లాడుతూ ఆధునిక టెక్నాలజీని నేర్చుకొని వాటిని నిరంతరం ఉపయోగిస్తే నూతన ఆవిష్కరణలు తేలికగా కనుగొనవచ్చునని తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన మేక్ స్కిల్డ్ వారి ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు హెకథాన్ ఆన్ ఎఐ ఫుల్‌స్టాక్ నిర్వహించినట్లు సిఎస్‌ఇ విభాగాధిపతి పి.హరిణి తెలిపారు. ఈ వర్క్ షాపులో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నట్లు ఆమె తెలిపారు. మేక్ స్కిల్డ్ ప్రతినిధి పి.మధు వారి బందము ఆధ్వర్యంలో ఎఐ ఫుల్‌స్టాక్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు ఆమె తెలిపారు. విద్యార్థులు బందాలుగా ఎర్పడి నిత్య జీవితంతో ఉపయోగపడే వివిధ అంశాలను ఎంచుకొని వాటిపై ప్రోగ్రాంలు తయారు చేసి ప్రదర్శించినట్లు తెలిపారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. వర్క్‌షాపుకు టి.శేషసాయి కోఆర్డినేటరుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులుపాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ శ్రీనివాసరావు

పౌరహక్కుల దినోత్సవం

కర్లపాలెం : రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తహాశీల్దారు సుందరమ్మ తెలిపారు. మండల పరిధిలోని పాతనందయ పాలెం ఎస్‌టి కాలనీలో పౌర హక్కుల దినోత్సవం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహాశీల్దారు సుందరమ్మ, ఎంపిడిఒ అద్దురి శ్రీనివాసరావు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దేవాలయ నిర్మాణానికి ప్రభుత్వ కేటాయించిన హద్దురాళ్ల ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు కోరారు. కాలనీలోని కొన్ని గృహాలు మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో విఆర్ఒ శివ నాగరాజు, మహిళా పోలీస్ ఆనందకుమారి, హుస్సేన్, అట్ల సురేంద్రరెడ్డి, నరేష్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు

ఝాన్సీకి మాతృవియోగం

ప్రజాశక్తి - రేపల్లె

అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు, సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు కె.ఝాన్సీకి మాత వియోగం కలిగింది. ఆమె మాతృమూర్తి అమర్తలూరి విజయకుమారి మృతి చెందారు. విజయ కుమారి భౌతికకాయాన్ని సిపిఎం రేపల్లె పట్టణ కమిటీ నేతలు, సిఐటియు, ఇతర ప్రజా సంఘాలు నేతలు శనివారం సందర్శించి పూలమాల వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. సంతాపం తెలిపిన వారిలో సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్, సిఐటియు, ప్రజా సంఘాలు నేతలు కెవి.లక్ష్మణరావు, వై.కిషోర్, జె.ధర్మరాజు,కె.సాయి ప్రసాద్, బి.అగస్టిన్, కె.రమేష్,జి.దానియేలు ఉన్నారు.

విజయకుమారి (ఫైల్)

నివాళులర్పిస్తున్న నాయకులు

'పిపి'గా గొట్టిపాటి శ్రీనివాసరావు

ప్రజాశక్తి- అద్దంకి

అద్దంకి పట్టణానికి చెందిన న్యాయవాది గొట్టిపాటి శ్రీనివాసరావును ప్రభుత్వం ఫోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యులేటర్‌గా నియమించంది. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళలపై , బాలికలపై అత్యాచారాలు పెరిగినట్లు తెలిపారు. బాధితులకు సత్వరమే న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. బాధితులకు అండగా నిలిచి నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావును అద్దంకి బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు దశరథ రామయ్య, రామకోటయ్య, శ్రీనివాసరావు, రమణయ్య, శ్రీహర్ష, నాగేశ్వరమ్మ, సత్యవతి, అనూష, స్థానిక నాయకులు తదితరులు అభినందించారు.

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం

సిపిఎం పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్

ప్రజాశక్తి - రేపల్లె

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ ప్రైవేటీకరణకు బాటలు వేసేలా ఉందని సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్ విమర్శించారు. కేంద్ర బడ్జెట్‌పై శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. కేంద్ర బడ్జెట్‌లో రాస్ట్రానికి అన్యాయం జరిగిందన్నారు. రాష్ట్ర అభివృద్ధి కి తగ్గినన్నీ నిధులు లేవన్నారు. రాష్ట్రానికి మరో సారి అన్యాయం జరిగిందన్నారు. విశాఖ స్టీల్‌కి సొంతగనులు ఇచ్చి సేయాల్ విలీనం చేయడానికి ప్రతిపాదించలేదన్నారు. స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరిచటం లేదని ప్రకటించలేదన్నారు. దేశంలో నిరుద్యోగం పెద్ద సంఖ్యలో పెరుగుతుంటే నివారణ కోసం బడ్జెట్ లేదన్నారు.జిఎస్‌టి పేరుతో ఆహార పదార్థాలుపై కూడా పన్నులు వసూలు చేస్తూ 36 రకాల మందులపై పన్నులు తగ్గించామని చెప్పుకోవటం సిగ్గుచేటన్నారు. ప్రజలకు ఉచిత వైద్యం,విద్య అందించాల్సిన బాధ్యత నుంచి తప్పుకోవటానికి కుట్ర అని తెలిపారు. ధన్ ధ్యాన యోజన పేరుతో రైతులకు లబ్ధి చేకూరుస్తామగొప్పగా చెప్పుకున్నప్పటికీ మద్దతు ధర కల్పించడానికి, వ్యవసాయ రంగాన్ని ఆదుకోవటానికి బడ్జెట్ లేదన్నారు. ఆంధ్ర రాష్ట్ర అభివద్ధి కోసం ప్రత్యేకంగా బడ్జెట్‌లో ఏమీ లేవన్నారు. విభజన చట్టంలో నిర్దేశించిన విధంగా నిధులు లేవన్నారు.

'అగ్నిగుండాల' మృతి పట్ల సంతాపం

ప్రజాశక్తి-పర్చూరు

రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు అగ్నిగుండాల వెంకట కృష్ణారావు శుక్రవారం రాత్రి మృతి చెందాడు. ఆయన మృతి పట్ల రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు తోకల కృష్ణమోహన్, కోమటి ఆంజనేయులు, సభ్యులు కోటా శ్రీనివాసరావు, గడ్డిపాటి శ్రీనివాసరావు, కోడూరి సుబ్రమణ్యచారి, కొల్లా నరేంద్రకుమార్, దండా శ్రీనివాసరావు తదితరులు సంతాపం తెలిపారు. వెంకట కష్ణారావు మృతి రోటరీ క్లబ్‌కు తీరని లోటని తెలిపారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

మాజీ జెడ్‌పిటిసి వీర వసంతకుమారి మృతి

ప్రజాశక్తి -కారంచేడు

కారంచేడు మాజీ జడ్‌పిటిసి జాగర్లమూడి వీరవసంతకుమారి (74) శనివారం మృతి చెందారు. ఆమె మతి పట్ల టిడిపి బాపట్ల పార్లమెంట్ మాజీ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సంతాపం తెలిపారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆమె మరణం చాలా బాధాకరమన్నారు. ఆమె మతి టిడిపికి, వారి కుటుంబ సభ్యులకు తీరని లోటు అన్నారు. .

వీరవసంతకుమారి (ఫైల్)

తహాశీల్దారు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి -కారంచేడు

కారంచేడు తహాశీల్దారు జి. నాగరాజు శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో కలెక్టర్ సీసీగా చేస్తూ ఉద్యోగోన్నతిపై తహాశీల్దారుగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తహాశీల్దారు మాట్లాడుతూ గ్రామాల్లోని సమస్యలను తమ దష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ సందర్భంగా తహాశీల్దారుకు కార్యాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, నాయకులు శుభాకాంక్షలు తెలిపారు

విఒఎలకు శిక్షణ

ప్రజాశక్తి -ఇంకొల్లు

స్థానిక వెలుగు కార్యాలయంలో విఒఎలకు శనివారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు లింకేజ్ డిపిఎం లక్ష్మణాచారి మాట్లాడుతూ బ్యాంకు తీసుకున్న రుణాలను వినియోగించుకొని తిరిగి సకాలంలో చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం రమేష్, సిసి మస్తాన్ వలీ, ట్రైనర్ ఎన్. అనురాధ , జి. ఈశ్వరి, ఇంకొల్లు, పర్చూరు, కారంచేడు, జె.పంగులూరు మండలాలలు విఒఎలు పాల్గొన్నారు.

నిరాశపర్చిన కేంద్ర బడ్జెట్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కేంద్ర బడ్జెట్ ప్రకాశం జిల్లావాసులను నిరాశపర్చింది. జిల్లా అభివృద్ధికి నిధులు కేటాయించకపోవడంపై ప్రతిపక్షాలు,. వామపక్షాలు అసంతృప్తి వ్యక్తం చేశాయి. ఈ బడ్జెట్‌పై వివిధ పార్టీల నేతలు వెల్లడించిన అభిప్రాయాలు వారి మాటల్లోనే..

రాష్ట్రానికి ప్రయోజనం శూన్యం

వైసిపి జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆంధ్ర రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగింది. రాష్ట్రంలో నూతన ప్రాజెక్టులు నెలకొల్పడం, ఉద్యోగ ఉపాది అవకాశాలు కల్పించడం కోసం ఎటువంటి చర్యలూ తీసుకోలేదు. విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్‌కు నిధులు కేటాయించలేదు. గ్రామీణ ప్రాంత రైతులకు ఈ బడ్జెట్ తో ఎటువంటి ప్రయోజనం లేదు. వెనుకబడిన ప్రకాశం లాంటి జిల్లాలకు నిధులు కేటాయింపు లేదు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించడం అవివేకం. బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం మొండిచేయి చూపించింది.

జిల్లాను నిర్లక్ష్యం చేసిన కేంద్ర బడ్జెట్

- సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె మాబు

కేంద్ర బడ్జెట్‌లో ప్రకాశం జిల్లాకు నిధులు కేటాయించకపోవడం దుర్మార్గం. శనివారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో జిల్లాకు నిధులు కేటాయించకుండా తీవ్రంగా అన్యాయం చేశారు. వెనుకబడిన జిల్లాగా ప్రకాశం జిల్లాను గుర్తించిన కూడా నిధులు కేటాయింపు లేవు. ఎన్నో సంవత్సరాలుగా వెనుకబడిన జిల్లాగా గుర్తించాలని పోరాటాలు చేస్తే ఈ మధ్యకాలంలో గుర్తించారు గానీ నిధులు కేటాయించలేదు. జిల్లాలో అన్ని రంగాలు అభివద్ధి కావాలంటే తక్షణం జిల్లాకు రూ.పది వేల కోట్లు కేటాయించాలి. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని వచ్చే సవరణ బడ్జెట్‌లో జిల్లాకు నిధులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నా..

బడ్జెట్‌లో వ్యవసాయానికి పెద్దపేట

- ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి

వికసిత్ భారత్ లక్ష్యంగా లోక్‌సభలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రూ.50,65,345 కోట్లతో 8వ సారి ప్రవేశపెట్టిన 2025-26 కేంద్ర వార్షిక బడ్జెట్‌లో వ్యవసాయానికి, మధ్యతరగతి వారికి పెద్ద పీట వేశారు. వ్యవసాయం ప్రోత్సాహానికి పిఎం ధన ధాన్య కషి యోజన కొత్త పథకం, కిసాన్ క్రెడిట్ కార్డుల రుణ పరిమితి పెంపు, రైతులకు వడ్డీ రాయితీ పెంపు, అసోంలో 12.7 లక్షల టన్నుల యూరియా ప్లాంట్, బీహార్ లో నేషనల్ ఫుడ్ టెక్నాలజీ ఇనిస్టిట్యూట్‌తో పాటు కొత్త పరిశ్రమ ఏర్పాటుదారులకు రుణ పరిమితి పెంపు, వార్షిక ఆదాయం 12 లక్షల వరకు ఆదాయ పన్ను మినహాయింపు, దేశంలో 120 విమానాశ్రయాల ఏర్పాటు, ఎలక్ట్రిక్ వాహనాల, సముద్ర ఉత్పత్తులు, పలు ఔషధాలపై పన్ను తొలగింపు చేపట్టారు. 75 వేల మెడికల్ సీట్ల పెంపు, 120 విమానాశ్రయాల ఏర్పాటు, రాష్ట్రాలకు రూ.1.50 లక్షల కోట్ల రుణాలు ఇచ్చేలా కేటాయింపు చేశారు. విభజనతో, ఆర్థిక లోటుతో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని విషయాలలో తప్పక న్యాయం చేస్తారని ఆశిస్తూ ప్రధాని మోడీ, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

వ్యవసాయానికి రూ.1.71 కోట్లు శుభపరిణామం

- ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ.1.71 లక్షల కోట్లు కేటాయించడం శుభపరిణామం. గ్రామీణాభివద్ధికి రూ.2.68 లక్షల కోట్లు, ఆరోగ్య రంగానికి రూ.98 వేల కోట్లు కేటాయించడాన్ని స్వాగతిస్తున్నా. ప్రధానంగా వ్యవసాయ అనుబంధ రంగాలకు భారీగా నిధులు కేటాయించడం సంతోషంగా ఉంది. వైసిపి పాలనలో రాష్ట్రానికి అప్పు పరపతిని(ఎఫ్‌ఆర్‌బిఎం) జీరోకి చేర్చారు. గత ఐదేళ్లలో ఆర్థికంగా చితికిపోయిన రాష్ట్రాన్ని అన్నివిధాల ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉండటం ఆనందదాయకం పోలవరం ప్రాజెక్టు నిర్మాణం అంశాన్ని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తమ ప్రసంగంలో ప్రస్తావించారు. దేశ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్ ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. రాబోయే ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ పూర్వవైభవం సంతరించుకునేలా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం కషి చేస్తోంది.

వెనుకబడిన జిల్లాల జాబితాలో ప్రకాశం ఎక్కడ.?

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్.నారాయణ

గతంలో వెనుకబడిన జిల్లాల జాబితాలో ప్రకాశం జిల్లాను చేరుస్తున్నట్లు ఇచ్చిన హామీని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ మరిచారు. బడ్జెట్‌లో వెనుకబడిన జిల్లాలకు కేటాయించాల్సిన నిధులను ఇవ్వలేదు. పోలవరం ప్రాజెక్టు ఎత్తును తగ్గించడంతోపాటు నిధులు కేటాయింపు తూతూ మంత్రంగా కేటాయించారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తును 45 మీటర్ల నుండి 41.15 మీటర్లకు కుదించడంతో చిన్న పాటి రిజర్వాయర్ గా మారే అవకాశం ఉంది. రాష్ట్రంలోని సాగునీరు, తాగునీరు అవకాశాలపై కేంద్రం నీళ్లు చల్లిన తీరుగా మారింది.

అంకెల గారడీ బడ్జెట్: డిసిసి అధ్యక్షులు షేక్ సైదా

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడీ తప్ప మరొకటి కాదు. రాష్ట్రానికి నిర్మలమ్మ మొండిచేయి చూపారు. ఢిల్లీ ఎన్నికలు దష్టిలో పెట్టుకుని ట్యాక్స్ పేయర్లకు ఊరటనిచ్చారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఈ నెల 5న జరుగుతుంటే హడావుడిగా బడ్జెట్ ప్రవేశపెట్టడంలో ఆంతర్యం ఏమిటో పోలవరం ప్రాజెక్టు ఎత్తును 45 మీటర్ల నుండి 41.15 మీటర్లకు కుదించడం సమంజసం కాదు. చర్యతో బహుళార్థ సాధక ప్రాజెక్ట్ చిన్నపాటి నీటి నిలువుదల రిజర్వాయర్ లాగా మారే అవకాశం ఉంది. రూ.5000 కోట్ల బడ్జెట్ కేటాయింపుతో పోలవరం ప్రాజెక్టు ఎప్పటికి పూర్తవుతుందో తెలియదు. సిఎం, ఎంపిలు కేంద్రంపై ఒత్తిడి తెచ్చి నిధులు రాబట్టేందుకు కృషి చేయాలి.

రైతాంగాన్ని మోసం చేసే బడ్జెట్

- చిట్టిపాటి వెంకటేశ్వర్లు, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా కార్పొరేట్ వ్యక్తులకు అనుకూలమైంది. పేద వర్గాలకు ఎటువంటి న్యాయం చేకూరరు. రూ.50.66 లక్షల కోట్ల బడ్జెట్‌లో రైతాంగానికి ఎటువంటి హామీ దక్కలేదు. ఎంఎస్‌పిని అమలు చేయమని రైతుల పోరాటం చేస్తున్నా వాటిపై ప్రస్తావన లేదు. పోలవరానికి రూ.ఐదు లక్షల కోట్లు ప్రకటించడం, విభజన హామీలకు సంబంధించిన బడ్జెట్లో నిధులు కేటాయించకపోవటం దారుణం. విశాఖ ఉక్కు పరిశ్రమ, ఆంధ్రప్రదేశ్‌కి రాజధాని అభివద్ధికి బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదు. రాష్ట్రానికి 22 మంది ఎంపీలు ఉండి, కేంద్ర ప్రభుత్వంలో కీలకంగా ఉన్న కూటమి ప్రభుత్వానికి చిప్పచేతిలో మిగిలింది. త్వరలో ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాలకు అధిక నిధులు కేటాయించి, మిగిలిన రాష్ట్రాలకు అన్యాయం చేసింది. ఈ విషయాన్ని ప్రజలందరూ పూర్తిగా వ్యతిరేకించాలి.

సామాజిక అంతరాలను పెంచే బడ్జెట్

- బి సుబ్బారావు, సిపిఐ(ఎంఎల్) రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్, పేదరిక రహిత వికసిత్ భారత్ కాదు సామాజిక అంతరాలను పెంచే బడ్జెట్ విద్య, వైద్యం మరింత కార్పొరేటీకరణ చేసేందుకు ఉపయోగపడుతోంది. సామాజిక వర్గాల సంక్షేమానికి కేవలం రూ.60 వేల కోట్ల రూపాయలు కేటాయించడం ఆ వర్గాలను మరింత నిర్లక్ష్యం చేయటమే.. ప్రైవేటు పెట్టుబడులను ఆహ్వానించడమంటే కార్పొరేట్ శక్తులను పెంచి పోషించడమే.. సంపద వద్ధి చెందుతున్నప్పటికీ కొద్దిమంది కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి వెళుతోంది. రైతాంగం, కార్మిక వర్గం మధ్యతరగతి వర్గానికి వ్యతిరేకం, కార్పొరేట్ శక్తులకు అనుకూలమైన బడ్జెట్.

జిజిహెచ్‌కు వెంకటరావు భౌతిక కాయం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

అద్దంకి వాసి, అభ్యుదయ వాది గుంజి వెంకటరావు పార్థివ దేహాన్ని ఒంగోలు ప్రభుత్వ వైద్యకళాశాలకు దానం చేశారు. ఈ సందర్భంగా వెంకటరావు కుమారుడు కృష్ణ చైతన్య మాట్లాడుతూ తన తండ్రి జీవించినంత కాలం ప్రజలు, కార్మికులకు సేవ చేసాడని, ఆయన చివరి కోరిక మేరకు కుటుంబ సభ్యుల సమ్మతితో శరీరాన్ని దానం చేశామని అన్నారు. వైద్య కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ సిహెచ్ సుధాకర్ బాబు మాట్లాడుతూ అవయవ దాన అవగాహన ప్రజల్లో తక్కువగా ఉందని, వెంకటరావు వంటి వారిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రకాశం నేత్ర, అవయవ, శరీర దాన ప్రోత్సాహకుల ఐక్య వేదిక గౌరవ సలహాదారు డాక్టర్ కొల్లా నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో అవయవ దాతల కొరతతో లక్షల మంది చనిపోతున్నారని, ప్రజలు స్వచ్ఛంద అవయవ దాతలుగా నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఐక్య వేదిక కన్వీనర్ బొమ్మరిల్లు రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ఒంగోలు కేంద్రంగా తమ సంస్థ స్వచ్ఛంద దాతలను ప్రోత్సాహిస్తున్నదని, ప్రజలు మూఢనమ్మకాలు వదిలి అవయవ దానానికి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుంజి వెంకటరావు కుటుంబ సభ్యులు చక్రవర్తి, రామమోహనరావు, హనుమంతరావు, ఐక్యవేదిక స్వచ్ఛంద కార్యకర్తలు చావలి సుధాకరరావు, గాండ్ల హరిప్రసాద్, దామా శ్రీనివాసులు, ఆరిగ శ్రీనివాసరావు, ఎస్‌వి రంగారెడ్డి, జి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

జిజిహెచ్‌కు భౌతిక కాయాన్ని అప్పగించిన కుటుంబ సభ్యులు

ఈ-శ్రమ్‌పై అవగాహన కల్పించాలి

జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ-శ్రమ్ పథకం గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ కోరారు. ఈ శ్రమ్ సభ్యత్వ నమోదు గురించి జిల్లాస్థాయి కమిటీ మీటింగ్ సంయుక్త కలెక్టర్ అధ్యక్షతన శనివారం జరిగింది. ప్రఖర్ జైన్ మాట్లాడుతూ ప్రతి అధికారి తప్పనిసరిగా అసంఘటిత రంగ కార్మికులందరికీ ఈ శ్రమ్ పోర్టల్‌లో సభ్యత్వ నమోదుకు ప్రత్యేక ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా సహాయ కార్మిక కమిషనర్ శివప్రసాద్ ఈ శ్రమ్ దాని యొక్క ప్రయోజనాలు, విధి విధానాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో లేబర్ ఆఫీసర్స్ సాయి జ్యోతి, అబ్రహం, జిల్లా చేనేత జౌళిశాఖ అధికారి మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్

'పేస్'లో బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-టంగుటూరు

క్రీడాకారులకు విద్యతో పాటు ఆటలు కూడా చాలా ముఖ్యమని, అలాగే క్రీడలు వల్ల ఉద్యోగ అవకాశాలు తొందరగా పొందవచ్చని పేస్ కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ అన్నారు. స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో జేఎన్టీయూకే బాల్ బ్యాడ్మింటన్ శనివారం ప్రారంభమయ్యాయి. 350 మంది క్రీడాకారులకు ఉచిత భోజనం, రవాణా సౌకర్యం కల్పించినట్టు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జివికె మూర్తి తెలిపారు. మొదటి రోజు పేస్ కళాశాల జట్టు ప్రకాశం జట్టుపై గెలుపొందింది. మహిళల విభాగంలో కేకేఆర్ అండ్ కేఎస్ఆర్ కళాశాల జట్టు, చలపతి కళాశాల జట్టుపై గెలుపొందింది. ఈ కార్యక్రమంలో జేఎన్టీయూ సెక్రెటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ డాక్టర్ జి.శ్యామ్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్ ఐ.మధుసూధనరావు, డీన్ అకడమిక్ సి సుబ్బారావు, డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ ఆర్.వీరాంజనేయులు, డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్స్ రూపా అక్కేష్, పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ జి.కోటిరెడ్డి పలు ఇంజనీరింగ్ కళాశాలల క్రీడాకారులు పాల్గొన్నారు.

పోటీలను ప్రారంభిస్తున్న శ్యామ్‌కుమార్

ఎంపీడీవో కార్యాలయం తనిఖీ

ప్రజాశక్తి-పొన్నలూరు

పొన్నలూరు ఎంపీడీవో కార్యాలయం, చెన్నిపాడు హైస్కూల్ ను పరిశీలించిన జడ్పీ సీఈవో బి.చిరంజీవి పరిశీలించారు. కార్యాలయంలో రికార్డులు, హాజరు రిజిస్టర్స్, రికార్డ్ రూములను, పరిశీలించి రూములలో రాక్స్ ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అనుమోలు సాంబయ్య జిల్లా పరిషత్ సీఈవో చిరంజీవితో మాట్లాడుతూ జడ్పీ ఫండ్స్ నుంచి అంతర్గత రోడ్లు మంజూరు చేయాలని కోరారు. సి పిడబ్ల్యూఎస్ పథకం వాటర్ ట్యాంక్ అగ్రహారంలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ బాల శంకర్, ఎంపీడీవో డాక్టర్ పి.సుజాత, కార్యదర్శులు, ఏఈ, ఏపీవో, మండల సిబ్బంది పాల్గొన్నారు.

బాలికల రక్షణపై అవగాహన

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా భేటీ సమాన్ (రెస్పెక్ట్ ది గర్ల్స్) కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎక్సైజ్ సీఐ ఎం.శివకుమారి పాల్గొని మాట్లాడారు. తరువాత తమ చేతుల మీదుగా జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమం స్కూలు ప్రిన్సిపాల్ లక్ష్మణ్, సూర్యరావు తమ ఆధ్వర్యంలో నడిపించారు. మరియు స్కూల్ డీన్ శ్రీనివాసులు, ఏవో మధు, పీఈటీ వేణు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

డిజిపికి పూలబొకే అందజేస్తున్న ఎస్పీ తుషార్ డూడి

డిజిపిని కలిసిన ఎస్పీ తుషార్ డూడి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రాష్ట్ర నూతన డిజిపిగా బాధ్యతలు చేపట్టిన హరీష్ కుమార్ గుప్తాని మంగళగిరిలోని రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

పెన్షన్లు పంపిణీ చేస్తున్న టిడిపి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

ప్రజాశక్తి-దర్శి

మండలంలోని లంకోజనపల్లి గ్రామంలో ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పెన్షన్‌లను టిడిపి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ఎనిమిది నెలల పాలనలో విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకొచ్చిందన్నారు. కూటమి పాలనలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళుతూ ఆంధ్ర రాష్ట్ర పునర్నిర్మాణానికి 2047 విజనరీగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. సిఎం చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటిశాఖ మంత్రి నారా లోకేష్ నిరంతరం ప్రజల కోసం, రాష్ట్ర అభివృద్ధి, ప్రపంచ దేశాల్లో ఆంధ్రరాష్ట్ర ఖ్యాతి గడించేందుకు నిరంతరం తపన పడుతున్నారని అన్నారు. ప్రజాదరణ కోల్పోయిన వైసిపి నేతలు కొందరు ఉనికి కోసం చేస్తున్న విమర్శలను ప్రజలు పట్టించుకునే పరిస్థితిలో లేరన్నారు. కార్యక్రమంలో టిడిపి యువనాయకులు డాక్టర్ కడియాల లలితసాగర్, మాజీ శాసన సభ్యులు నారపుశెట్టి పాపారావు, వ్యవసాయ మిషన్ వైస్‌చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, లంకోజనపల్లి నాయకులు పాల్గొన్నారు.

తాళ్లూరు : మండలంలోని దోసకాయలపాడులో ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో టిడిపి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పాల్గొని శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి తాటికొండ శ్రీనివాసరావు, టిడిపి అధ్యక్షులు బొమ్మిరెడ్డి ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు.

దోసకాయలపాడులో పెన్షన్ అందజేస్తున్న గొట్టిపాటి లక్ష్మి

ఉద్యోగిని అడ్డగించి పింఛన్ నగదు అపహరణ

ప్రజాశక్తి - దొనకొండ

పింఛన్ పంపిణీ నిమిత్తం నగదు తీసుకుని మోటార్‌సైకిల్‌పై వస్తున్న ఉద్యోగిని అడ్డుకొని పింఛన్ నగదు రూ.2.68లక్షలు దొంగిలించిన సంఘటన మండలంలోని బాదాపురం గ్రామ సమీపంలో శనివారం జరిగింది. మండలంలోని చందవరం గ్రామంకు చెందిన వీరంరెడ్డి రంగారెడ్డి మండలంలోని పెద్దన్నపాలెంలో సచివాల వెల్ఫేర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నాడు. శనివారం ఉదయం పింఛన్లు పంపిణీ చేయాలని తన వద్ద ఉన్న 58మంది లబ్ధిదారులకు చెందిన రూ.2.68లక్షల పింఛన్ నగదును బ్యాగులో పెట్టుకొని చందవరం నుండి దొనకొండకు తెల్లవారు జామున వస్తున్నాడు. ముఖానికి గుడ్డకట్టుకొని ఉన్న ఇద్దరు దొంగలు మోటార్ సైకిల్‌పై రంగారెడ్డిని వెంబడిస్తూ బాదాపురం గ్రామ సమీపంలో అడ్డుకొని బెదిరించి అతన్ని నెట్టివేసి నగదు ఉన్న బ్యాగును లాక్కొని చందవరం వైపు వెళ్లిపోయారు. చీకటిగా ఉండటంతో దొంగలను వారి మోటార్ సైకిల్ నెంబర్‌ను గుర్తించలేకపోయానని ఉద్యోగి పేర్కొన్నారు. అనుకోని ఆ సంఘటన నుండి తేరుకొని తన సిబ్బందికి సమాచారం తెలిపి పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేశాడు. త్రిపురాంతకం సిఐ హస్సాన్ తన సిబ్బందితో సంఘటన జరిగిన ప్రదేశంకు చేరుకొని రంగారెడ్డితో సంఘటన జరిగిన తీరును విచారించి అన్నీ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఉన్నతాధి. కారుల ఆదేశాల మేరకు డాగ్‌స్వాడ్ బృందం సంఘటన ప్రదేశంలో ఆనవాళ్ల కోసం తనిఖీలు నిర్వహించారు.

చోరీ జరిగిన తీరుపై ఎల్వేర్ అసిస్టెంట్‌తో చర్చిస్తున్న సీఐ హస్సాన్

మహిళలకు కోలాటంపై శిక్షణ

ప్రజాశక్తి-దర్శి

మానవుని మేధాశక్తి పెంపొందించేందుకు కోలాట శిక్షణ శిబిరాలు ఉపయోగపడతాయని బికెఎంయు రాష్ట్ర నాయకులు జూపల్లి కోటేశ్వరరావు అన్నారు. పట్టంలోని వెలమవారివీధిలో మహిళల కోలాట శిక్షణ శిబిరంలో ఆయన శనివారం మాట్లాడారు. కుల, మత భేదాలకు తీతంగా అందరూ ఐక్యతంగా కోలాట శిక్షణలో పాల్గొనడం అభినందనీయమన్నారు. అనంతరం తన సొంత ఖర్చులతో మహిళలకు కోలాట కర్రలను పంపిణీ చేశారు. కోలాటం పంతులు సురేష్ ఆధ్వర్యంలో శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నారు. ఈనెల 26వరకు కోలాట శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అట్లూరి రామారావు, జూపల్లి గురప్ప నాయుడు, జె రవీంద్ర, ఆల్ఫ్రెడ్ పాల్గొన్నారు.

కోలాటం శిక్షణ పొందుతున్న మహిళలు

దేవాదాయ శాఖ ఈవోగా నారాయణరెడ్డి

ప్రజాశక్తి - పొదిలి

పొదిలి ప్రాంత దేవాలయాల కార్యనిర్వాహణ అధికారిగా నర్రా నారాయణరెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. తాలూకా పరిధిలోని శ్రీ పృద్దులగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం, పొదిలి శ్రీ పార్వతీ సమేత నిర్మమహేశ్వర దేవస్థానం, శ్రీ వీరభద్ర స్వామి ఆలయం, శ్రీ పొదిలమ్మ దేవాలయం, శ్రీ వేణుగోపాలస్వామి, శ్రీ మహాలక్ష్మమ్మ దేవస్థానం, శ్రీ పోలేరమ్మ దేవస్థానాల కార్యనిర్వాక అధికారిగా బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ పనిచేస్తున్న ఈఓ లీలా కృష్ణ సెలవుపై వెళ్లడంతో ఆయన స్థానంలో నారాయణరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ముందుగా శ్రీ పృద్దుల గిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయ సందర్శించి పూజలు నిర్వహించి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పొదిలి శివాలయంలో ఆలయ అర్చకులు సిబ్బందితో సమావేశం నిర్వహించారు. రాబో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతం చేసేందుకు కావలసిన చర్యలను ఆయన సిబ్బందికి విచారించారు. అనంతరం మాజీ శివాలయం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ సామంతపూడి నాగేశ్వరావుతో సమావేశమై మహాశివరాత్రి రథోత్సవంకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. మరో 20రోజుల్లో మహాశివరాత్రి పండుగ ఏర్పాట్లు ప్రారంభం కానున్న సందర్భంగా ఈవో బాధ్యతల స్వీకరించడంతో ఉత్సవాల ఏర్పాటుకు మార్గం సుగమం కానుందని స్థానికులు అంటున్నారు. మరి కొద్ది రోజుల్లో ఆలయ ధర్మకర్తల మండలి బాధ్యతలు స్వీకరించనున్నారు. కార్యక్రమంలో మర్రిపూడి మాజీ ఉపాధ్యక్షులు రేగుల వీరనారాయణ, సారెడ్డి పుల్లారెడ్డి, బిఎల్‌ఎన్ శాస్త్రి, టిడిపి నాయకులు వరికుంట్ల అనిల్ పండు, తాడికొండ వెంకట్రావు, దివ్వెల మురళి పాల్గొన్నారు.

ఇఓగా బాధ్యతలు తీసుకుంటున్న నారాయణరెడ్డి

ఓణీల ఫంక్షన్‌లో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ లలిత సాగర్

శుభకార్యాల్లో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

ప్రజాశక్తి-తాళ్లూరు

మండలంలోని బెల్లంకొండ వారిపాలెంలో టిడిపి నాయకులు, ఎంపిటిసి గూడా ప్రభాకర్‌రెడ్డి, సరస్వతిల కుమార్తె సాత్వికరెడ్డి ఓణిల బహుకరణకు టిడిపి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, డాక్టర్ కడియాల లలిత సాగర్ హాజరై చిన్నారిని దీవించారు. కార్యక్రమంలో ఎంపిపి తాటికొండ శ్రీనివాసరావు, టిడిపి మండల అధ్యక్షులు బొమ్మిరెడ్డి ఓబుల్‌రెడ్డి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

క్రీడా దుస్తులు అందజేస్తున్న కదిరి పార్థసారథి

క్రీడా దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-సిఎస్.పురం

డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో జరిగే స్పోర్ట్స్ మీట్‌కు హాజరైన విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. మీట్‌కు కదిరి బాబురావు శనివారం హాజరయ్యారు. ఉద్యాన కళాశాల విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రస్సను కదిరి బాబురావు విద్యాసంస్థల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కదిరి పార్థసారథి పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ పి వీరన్నగౌడ్, వ్యవసాయ కళాశాల ఐసీఆర్ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ రామస్వామి, సర్పంచ్ బుజ్జి, నాయబ్‌రసూల్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కదిరి పార్థసారథి

ఉద్యాన కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి-సిఎస్.పురం

విద్యార్థులకు చదువుతో పాటు నైతిక విలువలు ఎంతో ముఖ్యమని కదిరి బాబురావు విద్యాసంస్థల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కదిరి పార్థసారథి అన్నారు. కదిరి బాబురావు ఉద్యాన కళాశాల మొదటి సంవత్సరం (2024-25) విద్యార్థులకు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఫ్రెషర్ డే వేడుకలు శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ పాత, కొత్త విద్యార్థుల మధ్య స్నేహబావాన్ని పెంపొందించడంలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఎంతగానో ఉపయోగ పడతాయని తెలిపారు. కళాశాల డీన్ డాక్టర్ పి వీరన్నగౌడ్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రమబద్ధమైన జీవితం అలవాటు చేసుకొని ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అన్నారు. ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకోవాలని చెప్పారు. అందుకు తగ్గట్టుగా శ్రమించాలని సూచించారు. అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సర్పంచ్ షేక్ బుజ్జి, ఉపసర్పంచ్ టి బాబురావు, మాజీ ఎంపిటిసి మునగల నారాయణరెడ్డి, నున్నా నారాయణ, విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



నిశ్చితార్థ వేడుకలల్లో పలువురు నాయకులు

నిశ్చితార్థ వేడుకల్లో నేతలు

ప్రజాశక్తి-సిఎస్.పురం

మండల కేంద్రమైన సిఎస్.పురం గ్రామానికి చెందిన ప్రముఖ రియల్టర్, టిడిపి నాయకులు శ్రీరాం శ్రీనివాసులు కుమార్తె సుస్మిత నిశ్చితార్థ వేడుక పామూరులోని పువ్వాడి కళ్యాణ మండపంలో శనివారం జరిగింది. కార్యక్రమంలో మాజీ సింగల్ విండో అధ్యక్షుడు, తెలుగుదేశం నాయకులు బోయళ్ళ నారాయణరెడ్డి, పాలిశెట్టి సత్యం, ఐఓసీ పెట్రోల్ బంక్ అధినేత పోకల లమాలకొండయ్య, హనుమంత్, చిరంజీవి, తోట రవి, వైసీపీ నాయకులు కోవిలంపాడు సర్పంచ్ షేక్ ఖాదర్‌బి, బుజ్జి, కోయిలంపాడు మాజీ ఎంపిటిసి మునగల వెంకటనారాయణరెడ్డి పాల్గొన్నారు.

రుణాల దరఖాస్తులు స్వీకరణ

ప్రజాశక్తి - వెలిగండ్ల

మండలంలోని కెనరా బ్యాంక్ పరిధిలోని పంచాయతీల్లో కాపుల రుణాల మంజూరుకు అర్హత ఉన్న లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడిఒ షేక్ మహబూబ్ బాషా శనివారం తెలిపారు. ఫిబ్రవరి 1నుండి ఫిబ్రవరి 6వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఒక్కొక్క యూనిట్ రూ.2లక్షల ఉంటుందని తెలిపారు. ఓబి ఎంఎంఎస్ ఆన్లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. పూర్తి సమాచారం కోసం గ్రామ సచివాలయాల్లో సంప్రదించాలని సూచించారు.

ఎంపిడిఓ షేక్ బాషా

వివాదాస్పద స్థలంలో ఆక్రమణలు తొలగింపు

ప్రజాశక్తి- వేటపాలెం

కోర్టు వివాదం ఉన్న స్థలంలోని ఆక్రమణలను అధికారులు శనివారం తొలగించారు. ఆ స్థలంలోకి ఎవరు ప్రవేశించకుండా సిఆర్‌పిసి 145 ఆర్డర్‌ను తహాశీల్దారు పి.పార్వతి జారీ చేశారు. వివరాల ప్రకారం.. 1969లో ఇండియా, శ్రీలంక అగ్రిమెంట్స్ ప్రకారం 1980లో శ్రీలంక నుంచి సుమారు 250 కుటుంబాల వారు ఇండియాకు వచ్చారు. భారత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లోని చీరాల కో ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్లులో కుటుంబానికి ఒకరికి చొప్పున ఉద్యోగం ఇచ్చింది. కేంద్రప్రభుత్వం ఆర్థిక సహాయంలో రాష్ట్ర ప్రభుత్వం కాందిశీకుల కోసం వేటపాలెం మండలం దేశాయిపేటలోని సర్వే నెం.370,371లో ఎ9.99 సెంట్ల స్థలం కేటాయించింది. అందులో 152 గృహాలు నిర్మించారు. 1990లో రెండవ సారి చీరాల కో ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్లు మూతబడిన సమయంలో కాందిశీకుల్లో కొంత మంది ఉద్యోగ నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లారు.

హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసిన అధికారులు

అదే సమంలో స్థానికులు ఆ కాలనీలోని 27 గృహాలను ఆక్రమించారు. ఆ గృహాలను ఖాళీ చేయాలని బాధితులు కోరారు. అయినప్పటికీ ఆక్రమణారులు ఖాళీ చేయలేదు. గత్యంతరం లేక 1995లో హైకోర్టును ఆశ్రయించారు. 2006 అక్టోబర్ 5న ఆక్రమణలు తొలగించి సర్వేనెం.370,371లోని ఎ. 9.99 సెంట్లలో కాందీశీలకు పట్టాలు హైకోర్టు ఆదేశించింది. అయినప్పటికీ ఆక్రమణదారులు ఖాళీ చేయలేదు. దీంతో హైకోర్టును తీర్పును అమలు చేయాలని కాందీశీకులు కలెక్టర్, ఆర్‌డిఒ, తహాశీల్దారుకు అనేక సార్లు వినతి పత్రాలు అందజేశారు. అయినప్పటికీ హైకోర్టు తీర్పు అమలు కాలేదు. అదేవిధంగా వేటపాలెం గ్రామ సర్వేనం 370లోని 4.50 సెంట్ల భూమి విషయంలో విద్యుత్ అధికారులు, కాందీశీల మధ్య కోర్టులోనూ వివాదం జరుగుతుంది. ఈ క్రమంలో కాలనీ వాసులు ఆ స్థలంలో చిన్న చిన్న రేకులు షెడ్లు ఏర్పాటు చేసుకున్నారు. దీంతో విద్యుత్ ఎఇ రవితేజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తహాశీల్దారు పార్వతి, ఎస్ఐ మీసాల వెంకటేశ్వర్లు, విఆర్‌ఒలు వివాదా స్పద స్థలం వద్దకు వెళ్లారు. కాలనీ వాసులు, విద్యుత్ అధికారులతో మాట్లాడారు. అనంతరం ఆక్రమణలు తొలగించారు. ఆ స్థలంలోకి ఎవరూ వెళ్లరాదని సిఆర్‌పిసి 145 ఆర్డర్ జారీ చేస్తూ అక్కడ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు.

మణికేశ్వరంలో అధికారుల పర్యటన

ప్రజాశక్తి-అద్దంకి

గుండ్లకమ్మ ప్రాజెక్టు పరిధిలోని ముంపు గ్రామమైన మణికేశ్వరం గ్రామంలో ప్రాజెక్టు అధికారులు నాగేశ్వరి, శ్రీదేవి శనివారం పర్యటించారు. ఇటీవల మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను గ్రామస్తులు కలిసి 2019లో టిడిపి ప్రభుత్వ హయాంలో మంజూరైన నివేశ స్థలాల పట్టాలు ఇవ్వకుండా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసినట్లు తెలిపారు. గ్రామంలోని ఎస్‌సి సామాజిక వర్గానికి నివేశ స్థలాలు కేటాయించాలని మంత్రి కోరారు. ఈ విషయంపై విచారణ జరిపి నివేదికలు అందజేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అందులో భాగంగా అధికారులు మణికేశ్వరంలో పర్యటించారు. పలువురిని విచారించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ కరిముల్లా, బడావలి, మేకల ఆదినారాయణ, రఫీ, మాధ్యూస్, ఈసువలి, సుధాకర్ రెడ్డి, విఆర్ఒ, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

చిత్తడి నేలల పరిరక్షణ ఉమ్మడి బాధ్యత

ప్రజాశక్తి-వేటపాలెం : భూమి పై ప్రాణికోటి మనగడకు చిత్తడి నేలలే మూలమని బాపట్ల జిల్లా నేషనల్ గ్రీన్ కోర్ కోఆర్డినేటర్ పవని భానుచంద్ర మూర్తి, జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్ తెలిపారు. ఆదివారం ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ఎన్‌జిసి డైరెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాలల్లో అవగాహన సదస్సు నిర్వహించారు. అందులో భాగంగా మండల పరిధిలోని కొత్తపేట ఉన్నత పాఠశాలలో నేలల దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు.అనంతరం వ్యాసరచన, వక్తృత్వ క్విజ్ పోటీల్లోని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు గుమ్మా శ్రీనివాస రావు సైన్స్‌ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రహదారి భద్రతపై అవగాహన

ప్రజాశక్తి-బాపట్ల : రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రిలో చేర్పించి వారి ప్రాణాలను కాపాడితే వారికి ప్రశంసా పత్రంతో పాటు రూ.5 వేలు నగదు బహుమతిని ప్రభుత్వం అందజేస్తుందని బాపట్ల మోటారు వాహన తనిఖీ అధికారి ప్రసన్న కుమారి తెలిపారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా పట్టణంలో ఏరియా వైద్యశాలలో రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారి భద్రత మాసోత్సవాల వాల్ పోస్టర్‌ను అధికారులు. వైద్యులతో కలిసి ఆమె ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, వైద్యసిబ్బంది తదిరులు పాల్గొన్నారు.

మార్టూరు : మండల పరిధిలోని రాజుపాలెం ఆర్‌టిసి స్టేజీ వద్ద జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ రామకష్ణారెడ్డి మాట్లాడుతూ ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించా లన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ రహదారి రూట్ ఆఫీసర్ గిరిబాబు బొల్లాపల్లి టోల్ ప్లాజా మేనేజర్ శ్రీమన్నారాయణ, వివేకానంద స్కూల్ డైరెక్టర్ వి.కష్ణమూర్తి, శ్రీనివాస స్కూల్ డైరెక్టర్ వి.శ్రీనివాసరావు, దివ్య ట్రాన్స్‌పోర్ట్ ప్రతినిధి కె.రాంప్రసాద్ పాల్గొన్నారు.

హామీల అమలుకు కట్టుబడి ఉన్నాం : మంత్రి

ప్రజాశక్తి-బేస్తవారిపేట

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం బేస్తవారిపేట మండలంలోని చిన్నఓబినేనిపల్లి గ్రామంలో సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని.. ఇంటింటికీ తిరిగి పింఛన్లను పంపిణీ చేశారు. సామాజిక పింఛన్లు పంపిణీ చేసినందుకు మొదటిసారిగా గిద్దలూరు నియోజకవర్గానికి విచ్చేస్తున్న మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామికి మండలంలోని పెద్దఓబినేనిపల్లి గ్రామం వద్ద గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి స్వామి మాట్లాడుతూ గత ప్రభుత్వం సామాజిక పెన్షన్లను ఏడాదికి 250 రూపాయలు చొప్పున పెంచితే కూటమి ప్రభుత్వం ఒకేసారి రూ.వెయ్యి పెంచిందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గిద్దలూరు నియోజకవర్గ ఇన్చార్జి బెల్లంకొండ సాయిబాబు, టిడిపి బేస్తవారిపేట మండల అధ్యక్షుడు ఎస్.మోహన్‌రెడ్డి, డిఆర్‌డిఏ పీడీ రవిబాబు, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ నాయక్, చింతామణిపల్లి సర్పంచి బోయిన శ్రీనివాసరెడ్డి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.



మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న వికలాంగులు

వేటపాలెం : మండల పరిధిలోని వేటపాలెం కుందేరు వెళ్లే దారిలోని అక్సా మసీద్ సెంటర్ సెంటర్‌లోని లబ్ధి దారులకు చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలో పెన్షన్ల పంపిణీలో చీరాల, వేటపాలెం మండలాలు ముందజలో ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాసిక వీరభద్రయ్య, ఎంపిడిఒ మెడబలిమి రాజేష్ బాబు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ నక్కల నాగరాజు, పంచాయితీ సెక్రెటరీ మోతుకూరి మోహన్ రంగారావు, టిడిపి మండల అధ్యక్షుడు బొగ్గుల పార్థసారథి ప్రధాన కార్యదర్శి పల్లపోలు శ్రీనివాసరావు, దోగుపర్తి బాలకష్ణ అందే శ్రీనివాసరావు, పి. వెంకట సుబ్బారావు, జాగాబతుని పోతురాజు, జనసేన నాయకులు కొత్త నాగరాజు, షమ్మీ తదితరులు పాల్గొన్నారు

జాతీయ లోక్‌అదాలత్‌పై సమీక్ష

ప్రజాశక్తి-పర్చూరు

ఈనెల 8న జాతీయ లోక్‌అదాలత్ నిర్వహిస్తున్నట్లు జూనియర్ సివిల్ జడ్జి పి. శాంతి తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ నిర్వహణపై పోలీసు సిబ్బందితో శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా పోలీసు సిబ్బంది చొర చూపాలన్నారు. అర్జీ దారులు, కక్షి దారులతో చర్చలు జరిపి రాజీ మార్గంలో కేసులు పరిష్కారం అయ్యేలా కషి చేయాలన్నారు సమావేశం పర్చూరు, కారంచేడు, ఇంకొల్లు, యద్దనపూడి మండలాల పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాజీ డిజిపి ద్వారకా తిరుమలరావు ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి - పర్చూరు

మండల పరిధిలోని పెదజాగర్లమూడిలోనున్న శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవి అమ్మవారి దేవస్థానాన్ని రాష్ట్ర మాజీ డిజిపి ద్వారకా తిరుమలరావు కుటుంబ సమేతంగా శనివారం సందర్శించారు. తొలుత ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. గ్రామస్తులు కూడా ద్వారకా తిరుమలరావుకు ఘన స్వాగతం పలికారు. ద్వారకా తిరుమలరావు తల్లి మహంకాళమ్మ స్వగ్రామం పెద జాగర్లమూడి. అందులో భాగంగా శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవి అమ్మవారి దేవాలయాన్ని ద్వారకా తిరుమల సందర్శించడం ఆనవాయితీగా వస్తుంది. కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ సిబ్బంది వారికి తీర్థప్రసాదాలు అందజేసి పూలమాలతో ఘనంగా సత్కరించారు. గ్రామస్తులు కూడా శాలువాలు,

పూజలు నిర్వహిస్తున్న మాజీ డిజిపి ద్వారకా తిరుమలరావు

పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా అదనపు ఎస్‌పి విఠలేశ్వర్, డిఎస్‌పి రామాంజనేయులు, మార్టూరు సిఐ శేషగిరిరావు, ఎస్ఐ మాల్యాద్రి, గ్రామస్తులు ధూళిపాళ్ళ వెంకట స్వామి, మక్కెన శేఖర్, మామిడిపాక హరిప్రసాద్, బుల్లెట్ శ్రీను, కారుమంచి కష్ణ, షేక్ గౌస్ పాల్గొన్నారు.

వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ డి. వెంకటేశ్వర్లు

'విజయ'శ్రీలో జీర్ణకోశ వ్యాధులపై అవగాహన

ప్రజాశక్తి- ఒంగోలుసిటీ

దేవరకొండ సుబ్బయ్య మెమోరియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ మరియు విజయశ్రీ హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్థానిక 60 అడుగుల రోడ్డులోని విజయశ్రీ హాస్పిటల్‌లో జీర్ణకోశ వ్యాధులు, ఆహార నియమాలపై శుక్రవార అవగాహన సదస్సు నిర్వమించారు. అనంతరం తెల్లరేషన్ కార్డు దారులకు 50 శాతం రాయితీపై వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మొత్తం రూ.69,100 రాయితీపై వైద్యపరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. తమ వైద్యశాలలో ప్రతినెలా 1వ తేదీ 50 శాతంపై వైద్యపరీక్షలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

నేడు ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి- మేదరమెట్ల : మండల పరిధిలోని పమిడిపాడు గ్రామంలో మాజీ ఎమ్మెల్యే, కీర్తిశేషులు జాగర్లమూడి రాఘవరావు 6వ వర్ధంతి సందర్భంగా నేడు ఉచిత వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు రాఘవరావు కుటుంబ సభ్యులు తెలిపారు. స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఈ వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ అనిల్ జాగర్లమూడి ,పూజిత చౌదరి దుగ్గిరాల ,మనోజ్ జాగర్లమూడి ,ప్రశాంత్ పిన్నాక, సుమ వర్ష వైద్యపరీక్షలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

దుపట్లు పంపినీ చేస్తున్న ఎస్ఐ రాజశేఖర్

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - రేపల్లె : ప్రవల్లిక సపోర్ట్ పేరిట కంచర్ల ప్రవల్లిక నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. మండల పరిధిలోని ఉప్పూడి పంచాయతీ దాసరిపాలెంలో న్యాయవాది దోవా రమేష్ రాంజీ అధ్యక్షతన సంస్థ తృతీయ వార్షికోత్సవ వేడుకలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రవల్లిక సపోర్ట్ పేరిట వితంతువులు, వద్ధులకు నిత్యాసవర సరుకులు అందించడం,. పేద విద్యార్థులకు ఆర్థిక తోడ్పాటు, అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తులకు మందులు అందజేయడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా కంచర్ల ప్రవల్లిక ఆమె భర్త కర్రా మోహన్ దాసును అభినందించారు. అనంతరం కేక్ కట్ చేశారు. మహిళలు, వద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ వికలాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీలా జోజిబాబు, బేతపూడి మాజీ సర్పంచి వీరయ్య, సంఘ కాపరి రత్న ప్రభాకర్, పాస్టర్లు మణి, భూషణం, వినోద్, విశ్రాంత బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు కర్రా బాబూరావు, నెరుసు వెంకటరావు నాయుడు, మెడికల్ డిపార్ట్మెంట్ అధికారి వెంకటేశ్వరరావు, కర్ర రవికుమార్ పాల్గొన్నారు.

ఎథ్మోయిడ్ సైనస్ మ్యూకోసిల్ వ్యాధికి

కిమ్స్‌లో అరుదైన శస్త్రచికిత్స

ప్రజాశక్తి-ఒంగోలు

ఎథ్మోయిడ్ సైనస్ మ్యూకోసిల్ (కణితి) అనే అరుదైన వ్యాధితో బాధపడుతున్న మహిళకు ఒంగోలులోని కిమ్స్ హాస్పిటల్‌లో విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించారు. 55 సంవత్సరాల మహిళ కుడి కనుగుడ్డు పక్కకి జరిగిపోయి వాపుకి గురై విపరీతంగా బాధపడుతూ.. కిమ్స్ హాస్పిటల్‌కి వచ్చింది. ఇ.ఎన్.టి సర్జన్ డాక్టర్ కొనగళ్ల కార్తీక్ అన్ని పరీక్షలు నిర్వహించి ఆమెకు ఎథ్మోయిడ్ సైనస్ మ్యూకోసిల్ (కణితి) అను అరుదైన వ్యాధితో బాధపడుతున్నట్లు నిర్ధారించారు. మ్యూకోసీల్స్ సాధారణమైనప్పటికీ, ఇవి కన్నులోకి విస్తరించి దష్టి కోల్పోయే ప్రమాదం చాలా అరుదుగా ఉంటుందన్నారు. ఇలాంటి వ్యాధికి మేజర్ కోతతో కూడిన సర్జరీ అవసరం కానీ డాక్టర్ కార్తీక్ అత్యాధునికమైన ఎండోస్కోపీ పరికరంతో ఎటువంటి కోత లేకుండా చికిత్స నిర్వహించారు. ఓపెన్ సర్జరీ చేసినట్లుయితే కన్ను విడిపోయి, నరాలు తెగిపోయి కనుచూపు పోయే ప్రమాదం ఉందని డాక్టర్ పేషెంట్‌కి తెలిపారు. పేషెంట్ అంగీకారాలతో ఈ అరుదైన సర్జరీని డాక్టర్ కార్తీక్ సమర్ధవంతంగా నిర్వహించారు. ఇలాంటి చికిత్స మెట్రోపాలిటన్ నగరాల్లోని ఆసుపత్రుల్లో మాత్రమే చేయగలరని మెడికల్ డైరెక్టర్ డాక్టర్ టి.శ్రీహరిరెడ్డి తెలిపారు. ఇలాంటి చికిత్స ఒంగోలు కిమ్స్ హాస్పిటల్స్‌లో చేసినందుకు గర్వకారణంగా ఉందన్నారు. ఈ శస్త్ర చికిత్స విజయవంతం అయినందుకు డాక్టర్ కార్తీక్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ చికిత్సకు సహకరించిన వైద్యబందానికి అభినందనలు తెలియజేశారు. ఇలాంటి అరుదైన వైద్య సేవలు అందించడంలో కిమ్స్ హాస్పిటల్స్ ఎప్పుడూ ముందుంటాయని ఈడీ టి.గిరినాయుడు తెలిపారు. సర్జరీని విజయవంతం చేసిన వైద్య బందాన్ని కిమ్స్ హాస్పిటల్స్ సి.ఓ.ఓ. కె.అంకిరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

వివరాలు వెల్లడిస్తున్న కిమ్స్ వైద్యులు

సదరమ్ క్యాంపు ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి -ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో త్వరలో జరగనున్న రెండో విడత సదరమ్ క్యాంపు నిర్వహణ ఏర్పాట్లను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు శనివారం పరిశీలించారు. జిజిహెచ్ ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ బాలాజీ నాయక్, డిసిహెచ్ఎస్ డాక్టర్ సూరిబాబు, ఇన్‌ఛార్జి ఆర్ఎంఒ డాక్టర్ చెంచయ్యతో కలసి ఆయన ఏర్పాట్లను పరిశీలించారు. వికలాంగులకు అవసరమైన తాగునీరు, వేచి ఉండటానికి కుర్చీలు, స్పెషలిస్ట్ రూమ్‌నకు తీసుకుపోవటానికి అవసరమైన సహాయకులు ఏర్పాటు చేయాలన్నారు. గుర్తించిన వికలాంగుల వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయటానికి అవసరమైన కంప్యూటర్, ల్యాప్‌ట్యాప్, ఇంటర్నెట్ సదుపాయం, కంప్యూటర్ సహాయకులు తగినంత మంది సిబ్బందిని ముందుగా గుర్తించి వారికి తగు ఆదేశాలు ఇచ్చి సకాలంలో విధులకు హాజరయ్యేలా యాక్షన్‌ను అధికారుల బృందం పరిశీలించింది. కార్యక్రమంలో డాక్టర్ శ్రవణ్ కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న వైద్యాధికారులు

స్వాతంత్ర్య స్ఫూర్తిని నింపిన భగత్‌సింగ్ రూపకం

ప్రజాశక్తి -ఒంగోలు సిటీ

'ఒక తారక మేలుకొనెను – ఒక తారక నేలకొరిగెను..'

'ఒక రాజు మరణించెను– 'ఒక విప్లవ వీరుడు ప్రాణం త్యాగం చేసెను' అతనే నా కొడుకు 'షాహిద్ భగత్ సింగ్– అమర్ రహే' 'ఇంక్విలాబ్ జిందాబాద్' గ్రాండ్ ప్లే ప్రేక్షకులను భావోద్వేగానికి గురిచేసింది. పివిఆర్ గ్రౌండ్స్‌లో ఎన్టీఆర్ కళాపరిషత్ ఆధ్వర్యంలో శనివారం నాడు భగత్ సింగ్ రూపకం వీక్షకులలో ఉద్వేగాన్ని నింపింది. 'ఇంక్విలాబ్ జిందాబాద్' పిలుపుతో విప్లవవీరులు భగత్ సింగ్, సుఖదేవ్, రాజ్ గురు చేపట్టిన స్వాతంత్ర సంగ్రామ రూపకం ప్రేక్షకులను రోమాంచితులను చేసింది. ఉద్యమం కోసం ప్రాణత్యాగం చేసిన త్యాగమూర్తులను స్మరిస్తూ 'వందేమాతరం నినాదంతో' ఎన్టీఆర్ కళా ప్రాంగణం ప్రేక్షకుల నినాదాలతో మారుమోగింది. ఒంగోలుకు చెందిన అపెక్స్ స్కూల్ నిర్వాహకులు శివారెడ్డి, భాష, డేవిడ్ పర్యవేక్షణలో సాగిన ఈ గ్రాండ్ ప్లే స్వాతంత్ర స్ఫూర్తిని నింపింది. పాఠశాల 8, 9 తరగతి విద్యార్థులు ప్రదర్శించిన ఈ ప్రదర్శనను తేళ్ల అరుణ, రాజు మాస్టర్ ప్రముఖులు ప్రశంసించారు. తొలుత బల్లికురవ మండలం వైదన, వల్లాపల్లికి చెందిన జిల్లా పరిషత్ హై స్కూల్ 8,9 తరగతి విద్యార్థులు ప్రదర్శించిన జడ కోలాటం ప్రదర్శనకు ప్రేక్షకుల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తం అయ్యాయి. గత 15 రోజులుగా 'మొక్కల పెంపకం పర్యావరణ పరిరక్షణ' గురించి అవగాహన కల్పిస్తున్న బాలబాలికలను రోటరీ క్లబ్ నిర్వాహకులు మాల్యాద్రి నాయుడు ప్రశంసించారు. అనంతరం నిర్వాహకులు ఈదర హరిబాబు, వెంకట్రావు తదితరులు కళాకారులను అభినందించారు.

భగత్ సింగ్ రూపకంలోని ఓ దృశ్యం

సమీక్ష సరే..నిధులేవీ.?

బాపట్ల డిఆర్‌సి సమావేశం ఎప్పటిలాగానే షరా మామూలుగా జరిగింది. జిల్లా ఏర్పడిన మూడేళ్ల కాలంలో గత ప్రభుత్వ హయాంలో మూడు సార్లు మాత్రమే డిఆర్‌సి సమావేశాలు జరిగాయి. సమీక్షకు అనుగుణంగా నిధులేమీ విడుదల కాలేదు. దీంతో ఫలితం శూన్యం అయ్యింది. కూటమి ప్రభుత్వ హయాంలో రెండవ సారి జరిగిన డిఆర్‌సి సమావేశం కూడా గతం మాదిరే సాగింది. జిల్లా అభివృద్ధికి తీసుకోవలసిన చర్యల గురించి చెప్పారు కానీ ఇందుకు నిధులు విడుదల గురించిన ఊసే లేదు. విజన్–2047లో భాగంగా జిల్లాలో రానున్న ఐదేళ్ల కాలంలో చేపట్టవలసిన కార్యాచరణ ప్రణాళిక గురించి చెప్పుకొచ్చారు. అత్యవసరంగా జిల్లాలో జరగాల్సిన ధాన్యం కొనుగోళ్ల గురించి స్పష్టత లేకుండా పోయింది. గుంటూరు ఛానల్ విస్తరణ జరిగితే 25 వేల ఎకరాలు సాగులోకి వస్తాయి. వైద్య కళాశాల నిర్మాణం జరగాల్సి ఉంది. ప్రధాన సమస్యలుగా ఉన్న సాగునీటి కాల్వల మరమ్మత్తులు, డ్రైనేజీల మరమ్మతుల విషయమై పనులు చేపట్టాల్సి ఉంది. జిల్లాలో 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించారు. మరో ఏడు వేల మెట్రిక్ టన్నుల సేకరణకు ప్రభుత్వం తాజాగా అనుమతించింది. మరో 38 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి రానున్న నేపథ్యంలో ప్రభుత్వమే ధాన్యం కొనుగోళ్లు జరిపి రైతులకు మద్ద తు ధర ఇవ్వాల్సి ఉంది. అమతధార పథకం కింద జిల్లాలో 2.16 లక్షల గహాలకు ట్యాప్ కనెక్షన్లు ఇస్తా మన్నారు. ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీటి నీరు సరఫరా చేయడానికి రూ.3,500 కోట్లతో డిపిఆర్ పంపారు. సదరు నిధులు విడుదల అయ్యేలా చూడాల్సిఉంది.

కల్లు గీత కులాలకు రిజర్వు చేసిన మద్యం దుకాణాలను లాటరీ పద్ధతిలో కేటాయించేందుకు ప్రకాశం, బాపట్ల రెండు జిల్లాల్లో నోటిఫికేషన్ విడుదల చేశారు. అందులో భాగంగా బాపట్ల జిల్లాలో 12 మద్యం దుకాణాలకు లాటరీ ప్రక్రియ నిర్వహించామన్నారు. గౌడ్ కులాలకు నాలుగు దుకాణాలు, గౌడ కులస్తులకు ఎనిమిది దుకాణాల చొప్పున 12 మద్యం దుకాణాలను లాటరీ పద్ధతిలో కేటాయిస్తారు. చీరాల టౌన్, కారంచేడు, నగరం, రేపల్లె గ్రామీణ ప్రాంతాలలో గౌడ్ కులస్తులకు మద్యం దుకాణాలు దక్కాయన్నారు. అలాగే బాపట్ల పట్టణం, రేపల్లె, అద్దంకి గ్రామీణ ప్రాంతం, అమర్తలూరు, ఇంకొల్లు, చుండూరు, జె పంగులూరు, వేటపాలెం ప్రాంతాలలో గౌడ కులాలకు దుకాణాలు దక్కాయి. కల్లు గీత కులాలకు రిజర్వు చేసిన మద్యం దుకాణాలకు సంబంధించి రిటైల్ ఎక్సైజ్ పన్నులో 50 శాతం మినహాయింపు ఇవ్వడంతో వీరు రూ.50 లక్షల పన్ను అయితే రూ.25 లక్షలు చెల్లిస్తే సరిపోతుంది. అందువల్ల ఈ షాపులను దక్కించుకునేందుకు గట్టి పోటీ నెలకొంది.

పార్లమెంట్‌లో శనివారం కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ఉమ్మడి ప్రకాశం జిల్లాలకు సంబందించి ఎలాంటి హామీలు లేవన్న విమర్శలు వచ్చాయి. ఎయిర్‌పోర్టు, నూతన రైల్వే లైన్లు, ఫిషింగ్ హార్బర్లు, పారిశ్రామిక వాడల తోడ్పాటు కోసం నూతన ప్రాజెక్ట్ లు నెలకొల్పడం గానీ, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం ఎటువంటి హామీలూ లేవని తెలిసింది. గ్రామీణ ప్రాంత రైతులకు ఈ బడ్జెట్ వల్ల ఎటువంటి ప్రయోజనం లేదు. ప్రకాశం, బాపట్ల జిల్లాలకు నిధుల కేటాయింపులు ఏమీ జరగలేదు.

ఉచిత ఇసుక పాలసీ దాదాపు అటకెక్కింది. అధికారం అండగా ఇసుక యథేచ్ఛగా అక్రమ మార్గాల్లో తరలిపోతుంది. బాపట్ల జిల్లాలో కృష్ణానదీ పరివాహక ప్రాంతంలో పేరుకు రెండు ఇసుక రీచ్‌లను గుర్తించారు. అందులో ఒక రీచ్ నుంచి ఇసుక లభిస్తుంది.ఇసుక అవసరం అయిన సామాన్యులు నానా తంటాలు పడి ఇసుక కొనుక్కుంటున్నారు. ఇది మినహా, బాపట్ల, ప్రకాశం జిల్లాలో ఎక్కడ కూడా అధికారిక ఇసుక రీచ్‌లు లేకపోవడం ఇసుక అక్రమార్కులకు వరమైంది. గత ప్రభుత్వ హయాంలో ఇసుక అక్రమ తరలింపులకు పాల్పడిన వారు ఇప్పుడు అధికార పార్టీలో చేరిపోయారు. వారందరూ తెలుగు తమ్ముళ్ళతో చేరిపోయి ఇసుక ద్వారా అక్రమార్జన చేపట్టారు. సముద్రతీరంతో పాటు కృష్ణానదీ పరివాహక ప్రాంతం అంతటా యథేచ్ఛగా ఇసుక అక్రమ తరలింపులు జరుగుతున్నాయి. జెసిబిలు, టిప్పర్లతో ఇసుక తరలిపోతున్నా అధికారులు చర్యలు తీసుకోలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారు.

- ప్రజాశక్తి, బాపట్ల జిల్లా

కొత్త ఫ్యాక్టరీలకు అనుమతి ఇవ్వొద్దు

గ్రానైట్ పాలిషింగ్ యూనిట్ల యజమానుల సంఘాలు

ప్రజాశక్తి-చీమకుర్తి

కొత్తగా నెలకొల్పే గ్రానైట్ పాలిషింగ్ యూనిట్లకు అనుమతి ఇవ్వవద్దని చీమకుర్తి ఏరియా, ఆర్ ఎల్ పురం ఏరియా, బుధవాడ ఏరియా, ఏలూరు రోడ్డు ఏరియా పాలిషింగ్ యూనిట్ల యజమానుల సంఘాల సంయుక్త సమావేశం కోరింది. శనివారం రాత్రి స్థానిక వైఎస్ ఫామ్ హౌస్ ప్రాంగణంలో జరిగిన యజమానుల సంఘాల సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ చీమకుర్తి ప్రాంతంలో దాదాపు వెయ్యికి పైగా రెండు కట్టర్ల పాలిషింగ్ యూనిట్‌లు ఉన్నాయని, వాటిలో దాదాపు 200 పైగా మల్టీ కట్టర్స్, లైన్ పాలిష్ యూనిట్లు ఉన్నాయని పేర్కొన్నారు. చీమకుర్తి ప్రాంతంలో డొమెస్టిక్ బయ్యర్లు, ఎక్స్పోర్టర్లు మెటీరియల్‌ను కొనుగోలు చేసి ఇతర రాష్ట్రాలకు మరియు ఇతర దేశాలకు ఎగుమతులు చేస్తున్నారని, దీనివల్ల స్థానిక యువతకు ఉపాధితో పాటు, రాష్ట్ర ప్రభు త్వానికి ఆదాయం కూడా ఒనగూరుతుందని తెలిపారు. పరిమితికి మించి పాలిషింగ్ యూనిట్లు నెలకొల్పటం వల్ల ముడిరాయి దొరకక యజమానులు నానా అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ పరిశ్రమలపై ఇప్పటికే దాదాపు లక్షకు పైగా కార్మికులు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. కొత్తగా పాలిషింగ్ యూనిట్లకు అనుమతి ఇస్తే ఇప్పటిదాకా ఉన్న యూనిట్లన్నీ మూత వెయ్యాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో చీమకుర్తి ఏరియా పాలిషింగ్ యూనిట్ల యజమానుల సంఘం అధ్యక్షులు కాట్రగడ్డ రమణయ్య,, కార్యదర్శి నూకల సురేంద్ర కుమార్, ఆర్ ఎల్ పురం ఏరియా అధ్యక్షులు మలినేని వెంకటేశ్వర్లు, ఎర్రగుంట్ల శ్రీనివాసరావు, బోదవాడ ఏరియా అధ్యక్షులు లగడపాటి శ్రీనివాసరావు, ఏలూరు రోడ్డు ఏరియా అధ్యక్షులు ఎన్వి సుబ్బారావు పాల్గొన్నారు.

సిపిఎం రాష్ట్ర మహాసభలలో..

నెల్లూరులో కామ్రేడ్ సీతారాం ఏచూరి నగర్‌లో శనివారం ప్రారంభమైన సిపిఎం రాష్ట్ర మహాసభలకు హాజరైన ప్రకాశం జిల్లా, బాపట్ల జిల్లాల ప్రతినిధులు..